విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 56 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-

## భారత్-పాక్ యుద్ధాన్ని నేనే ఆపా..

ఐరాస సర్వసభ్య సమావేశంలో ట్రంప్..



**న్యూఢిల్లీ,**
భారత్–పాకిస్తాన్ యుద్ధాన్ని నేనే ఆపానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పునరుద్ఘాటించారు. ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో ట్రంప్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడి తర్వాత.. పాకిస్తాన్‌లోని ఉగ్రస్థావరాలపై భారత్ మెరుపుదాడులు నిర్వహించింది. ఆ తర్వాత ఇరుదేశాల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ ఇరుదేశాల మధ్య యుద్ధాన్ని తానే ఆపానని ట్రంప్ చాలాసార్లు -మిగతా 3 లో

# ఈసారి జాతరను గొప్పగా చేసుకుందాం



## ఆదివాసీ జాతరకు కేంద్రం నిధులు ఇవ్వాల్సిందే

- కుంభమేలా చేసుకున్న పుణ్యమేంది
- మేడారం చేసుకున్న పాపమేంది
- కేంద్రానికి సీఎం రేవంత్ డిమాండ్
- మేడారం సందర్శన..అభివృద్ధి పనులపై సమీక్ష
- జాతర లోగా పనుల పూర్తికి ఆదేశాలు
- గద్దెలను దర్శించుకుని ప్రత్యేక పూజలు
- నిలువెత్తు బంగారం సమర్పించిన రేవంత్ రెడ్డి

**ములుగు,**
ఆదివాసీల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కుంభమేళాకు రూ.వేల కోట్లు ఇస్తున్న కేంద్రం.. ఆదివాసుల కుంభమేళా 'మేడారం జాతర'కు మాత్రం ఎందుకు నిధులు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. ఈ జాతరకు జాతీయ హోదా గుర్తింపు ఇవ్వాలని, ఈ మేరకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా మేడారం సమ్మక్క-సారలమ్మ అమ్మవార్ల గద్దెలను దర్శించుకున్న అనంతరం ఆలయ అభివృద్ధి -మిగతా 3 లో



## ఆల్మట్టి ఎత్తుపై సుప్రీం ను ఆశ్రయిస్తాం

- కృష్ణా,గోదావరి జలాల వాటాలో రాజీపడం
- ఢిల్లీలో మంత్రి ఉత్తమ్ వెల్లడి



**న్యూఢిల్లీ,**
కృష్ణా జలాల వివాదంపై ఢిల్లీలో కృష్ణా ట్రిబ్యునల్ ముందు తెలంగాణ ప్రభుత్వం తమ వాదనలను వినిపిస్తోంది. ఈ సందర్భంగా తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, తమ వాదనల వివరాలను వెల్లడించారు. కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యామ్ ఎత్తును పెంచే అంశాన్ని తెలంగాణ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఈ విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలో ఏ ప్రభుత్వం ఉన్నా తమ రాష్ట్ర వాటా విషయంలో రాజీ పడేది లేదని.. కృష్ణా, గోదావరి జలాల్లో తమ వాటా కోసం రాజీలేని పోరాటం -మిగతా 3 లో

## ప్రజల సొమ్ముతో నేతల విగ్రహాలా..?

- అసలు విగ్రహ ఏర్పాటునకు ప్రభుత్వ నిధులను ఎందుకు ఉపయోగించాలి?
- తమిళనాడు డిఎంకె ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ప్రశ్న



**న్యూఢిల్లీ**
'మీ నేతలను కీర్తించేందుకు ప్రజాధనాన్ని ఎలా వినియోగిస్తారు" అంటూ.. తమిళనాడు డిఎంకె ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలంటూ సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం పిటిషన్ వేయగా.. సుప్రీం కోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో.. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ ప్రశాంత్ -మిగతా 3 లో



## ట్రంప్ చర్యలతో ఇంటాబయటా విమర్శలు

- వీసా ఫీజుల పెంపుతో అమెరికాకు నష్టమే
- కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,**
హెచ్1బీ వీసాల ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకొన్న నిర్ణయం పెను సంచలనం సృష్టించడం ఒక ఎత్తయితే , దీనిపై దేశీయంగా, విదేశాల్లోనూ విమర్శలు వెల్లువెత్తున్నాయి. ట్రంప్ నిర్ణయంపై టెక్ కంపెనీలు సమాలోచనలు చేస్తున్నాయి. దీనిపై తాజాగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయ కారణాలతోనే ట్రంప్ ఈ నిర్ణయం తీసుకొని ఉండొచ్చన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శశిథరూర్ మాట్లాడుతూ...ట్రంప్ నిర్ణయాలు దేశీయ రాజకీయాలతో ముడిపడి ఉంటాయని అభిప్రయాపడ్డారు. హెచ్1బీ వీసాల కారణంగా ఎక్కువ జీతాలు తీసుకొనే అమెరికన్ల కంటే, తక్కువ జీతాలు తీసుకొనే భారతీయుల వైపే అక్కడి కంపెనీలు మొగ్గుచూపుతున్నాయని ట్రంప్ ఆయన కార్యవర్గం భావిస్తోంది. అయితే, ఫీజు లక్ష డాలర్లకు పెంచితే తమకు కావాల్సిన, ఎక్కువ నైపుణ్యం కలిగిన వ్యక్తులు మాత్రమే అమెరికాకు వస్తారని వారు అనుకుంటున్నారు. ఈ నిర్ణయం వెనక ట్రంప్ లాజిక్ ఏంటో, ఇది నిజంగా -మిగతా 3 లో



## జీఎస్టీతో ముందే వచ్చిన దసరా,దీపావళి

- కాంగ్రెస్ హయాంలో 28శాతంతో దోచుకున్నారు
- విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న రఘునందన్

**విజయవాడ,**
ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2025లో దసరా, దీపావళి పండుగలను జీఎస్టీ రూపంలో ముందుగానే తీసుకువచ్చారని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ఉద్ఘాటించారు. కొంతమంది తెలివి లేని వాళ్లు జీఎస్టీ గురించి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. వాళ్లందరికీ మంచి బుద్ధి ప్రసాదించాలని అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు. విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గా -మిగతా 3 లో

# కేసీఆర్ కుటుంబ జల్సాలకు రాష్ట్రం తాకట్టు

లక్షల కోట్లు అప్పలు చేసి ఆగంచేసారు

- రాష్ట్ర బడ్జెట్‌లో నెలకు 11 వేల కోట్ల వడ్డీలు కడుతున్నాం
- మండిపడ్డ డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క



**ఖమ్మం**
: రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి తెచ్చిన ఏడున్నర లక్షల కోట్ల అప్పులు ఏమయ్యాయని ప్రశ్నిస్తే.. పదేండ్లు పరిపాలించిన నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమాలు నిలదీస్తే సమాధానంచెప్పడం లదన్నరు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయని భావించి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ కుటుంబం చేతిలో పదేండ్లు తెలంగాణ బందీ అయ్యిందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో నెలకు 11 వేల కోట్ల వడ్డీలు కడుతున్నామని, గత -మిగతా 3 లో



## కోల్‌కతాలో కుంభవృష్టి

- 10 మంది మృతి
- 24 గంటల్లోపు 251 మీ.మీ వర్షపాతం

**కోల్‌కతా**
పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. సోమవారం అర్ధరాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షానికి నగరం అంతటా రోడ్లు, నివాస సముదాయాలు జలమయమయ్యాయి. దీంతో మంగళవారం నగరం అంతటా ట్రాఫిక్, ప్రజా రవాణా, రోజువారీ జీవితం స్తంభించిపోయింది. మరోవైపు భారీ వర్షాల కారణంగా 10 మంది మరణించారు. వీరంతా విద్యుత్‌షాక్‌తో మరణించడం మరింత విషాదం. అలాగే, నగరంలో 24 గంటల కంటే తక్కువ సమయంలో 251.4 మీమీ వర్షపాతం నమోదయింది. 1986 తరువాత (259.5 మీ.మీ) ఇదే అత్యధిక వర్షపాతం. గత 137 ఏళ్లలో ఇది ఆరో అత్యధిక వర్షపాతం. నగరంలోని దక్షిణ, తూర్పు ప్రాంతాలలో వర్ష ప్రభావం ఎక్కువగా ఉందని, గరియా కామదహరిలో కొన్ని గంటల్లోనే 332 మీ.మీ వర్షపాతం, జోధ్‌పూర్ పార్క్‌లో 285 మీ.మీ వర్షపాతం నమోదైందని కోల్‌కతా మున్సిపల్ కార్పొరేషన్ (కెఎంసి) తెలిపింది. అలాగే, కాళిఘాట్‌లో 280 మీ.మీ, టాప్సియాలో 275 మీ.మీ, బల్లిగంజ్‌లో 264 మీ.మీ, ఉత్తర -మిగతా 3 లో

## కేటీఆర్‌కు అరుదైన గౌరవం

- తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025కు ఆహ్వానం



**హైదరాబాద్,**
తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌కు అరుదైన గౌరవం దక్కింది. అమెరికాలో జరగనున్న ప్రతిష్టాత్మక 'తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానం అందింది. ఈ ఆహ్వానాన్ని తాల్ హాస్పిటల్స్ సీఈఓ శ్రీ సాయి గుండవెల్లి హైదరాబాద్‌లో కేటీఆర్‌కు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్శిటీ- మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్ యాదవ్ కూడా గుండవెల్లి వెంట ఉన్నారు. అక్టోబర్ 24న కాలిఫోర్నియాలోని యూనివర్శిటీ- ఆఫ్ కాలిఫోర్నియా శాన్ డియాగో లో ఈ 'హెల్త్‌ఫెస్ట్ 2025' నిర్వహించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య నిపుణులు, విధాన నిర్ణేతలు, ఆవిష్కర్తలు, మార్పు తీసుకొచ్చేవారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి, -మిగతా 3 లో

## మిషన్ భగీరథతో 42వేల కోట్లు వృధా

- ఒక్క ఇంటికీ నీరు ఇచ్చిన దాఖలాలు లేవు
- రాష్ట్రన్ని అప్పుల్లో ముంచిన కేసీఆర్ ప్రభుత్వం
- మంత్రి వివేక వెంకటస్వామి విమర్శలు



**మంచిర్యాల**
గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మిషన్ భగీరథ పథకం అట్టర్ ఫ్లాప్ అని మంత్రి వివేక్ వెంకటస్వామి విమర్శించారు. 42 వేల కోట్ల రూపాయలతో మిషన్ భగీరథ పథకం తీసుకొచ్చి ఒక్క ఇంటికి చుక్క తాగు నీరు అందించలేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాల పేరుతో వేల కోట్ల ప్రజా ధనాన్ని దోచుకుందని విమర్శించారు. మందమర్రి కాంగ్రెస్ పార్టీ -మిగతా 3 లో

## బెంగళూరులోనే కాదు.. ప్రధాని ఇంటిదగ్గరా గుంతలున్నాయ్

### డీకే శివకుమార్



**న్యూఢిల్లీ – ప్రజా స్వేచ్ఛ**

భారీ వర్షాలు, నిర్వహణ లోపాలతో కర్ణాటక రాజధాని బెంగళూరు లో గుంతలమయమైన రోడ్లపై సర్వత్రా చర్చ జరుగుతున్నది. కర్ణాటక సర్కారుపై విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మరోసారి స్పందించారు. గుంతల సమస్య దేశమంతటా ఉన్నదని, ప్రధాని నరేంద్రమోదీ ఉండే రోడ్డులో కూడా ఉందని అన్నారు.సోమవారం డీకే విలేకరులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తాను సోమవారం డిల్లీలో పర్యటించానని, ప్రధానమంత్రి నివాసానికి వెళ్లే రహదారిపై కూడా గుంతలు ఉన్నాయని, కేవలం బెంగళూరునే ఎందుకు లక్ష్యంగా చేసుకుంటున్నారని మండిపడ్డారు. మీడియా కూడా ఈ సమస్య కేవలం కర్ణాటకలోనే ఉన్నట్లు చూపిస్తోందని విమర్శించారు. బీజేపీ హయాంలో అంత మంచి పాలన ఉంటే రోడ్లు ఇలా ఎందుకు ఉంటాయని ప్రశ్నించారు. బెంగళూరులో రోడ్ల పరిస్థితిపై 'బ్లాక్‌బక్' అనే కంపెనీ సీఈవో రాజేశ్ యాబాజీ పెట్టిన పోస్టు తీవ్ర చర్చకు దారితీసింది. రహదారులన్నీ గుంతలు, దుమ్ముతో నిండిపోయాయని ఆయన పేర్కొన్నారు. గత ఐదేళ్లలో పరిస్థితిలో మార్పేమీ రాలేదని, ఇక్కడి నుంచి తాము వెళ్లిపోదామని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. దీనిపై డీకే స్పందిస్తూ.. ఇలాంటి బెదిరింపులు, బ్లాక్‌మెయిల్‌లను ప్రభుత్వం పట్టించుకోదని ఘాటుగా బదులిచ్చారు. రోడ్ల మరమ్మతుల కోసం ప్రభుత్వం రూ. 1,100 కోట్లు కేటాయించిందని చెప్పారు.

# పాలస్తీనా అనుకూల ప్రదర్శనలతో మార్మోగిన ఇటలీ

### ప్రధాని మెలోనీపై వెల్లువెత్తిన ప్రజాగ్రహం
### సమ్మెతో స్తంభించిన ప్రజా రవాణా

**రోమ్ – ప్రజా స్వేచ్ఛ**

ఇటలీలోని పలు నగరాల్లోని వీధులు పాలస్తీనా అనుకూల ప్రదర్శనలతో మార్మోగిపోయాయి. పాలస్తీనా దేశాన్ని గుర్తించేందుకు ప్రధాని జియార్జియా మెలోనీ నిరాకరించడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వేలాది మంది ప్రజలు రోడ్లపై కదం తొక్కుతూ తమను అడ్డుకున్న పోలీసులతో ఘర్షణకు దిగారు. రహదారులు, ఓడరేవులను దిగ్బంధించారు. గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమాన్ని నిరసిస్తూ 'ప్రతి దానినీ అడ్డుకోండి' అంటూ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్త సమ్మె జరిగింది. మిలన్ నగరంలో నల్ల దుస్తులు ధరించిన ప్రదర్శకులు పాలస్తీనా పతాకాలు చేతపట్టుకొని సెంట్రల్ స్టేషన్‌లో ప్రవేశించారు. కిటికీ అద్దాన్ని ధ్వంసం చేశారు. పోలీసులపై కుర్చీలు విసిరారు. దీంతో వారిని చెదరగొట్టేందుకు పోలీసులు భాష్పవాయు గోళాలను ప్రయోగించారు. మిలన్ స్టేషన్ వద్ద జరిగిన ఘర్షణలో 60 మంది పోలీస్ అధికారులు గాయపడ్డారని, పది మందిని అరెస్ట్ చేశారని ప్రభుత్వ మీడియా తెలిపింది. పాలస్తీనా ప్రజలకు సంఘీభావం తెలుపుతూ కార్మికులు ఓడరేవుల్లో కార్యకలాపాలను అడ్డుకున్నారు. గాజాపై ప్రధాని మెలోనీ అనుసరిస్తున్న వైఖరిని ఆయన రాజకీయ ప్రత్యర్థులు తీవ్రంగా నిరసించారు. గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న హింస సిగ్గుచేటు అని మండిపడ్డారు. ఈ నెల ప్రారంభంలో




జరిగిన ఐక్యరాజ్యసమితి సమావేశంలో పాలస్తీనా దేశానికి అనుకూలంగా ఇటలీ ఓటు వేసింది. అయితే ప్రధాని మెలోనీ మాత్రం పాలస్తీనాను గుర్తించడానికి నిరాకరిస్తున్నారు. కాగా వెనిస్ ఓడరేవులో కూడా ప్రదర్శకులను అడ్డుకోవడానికి పోలీసులు నీటి ఫిరంగులను ఉపయోగించారు. జెనోవా, లివోర్నో, త్రిస్టే నగరాల్లోని ఓడరేవుల్లో కార్మికులు నిరసన ప్రదర్శనలు జరిపారు. గాజాలో హమాస్‌కు వ్యతిరేకంగా జరుపుతున్న యుద్ధంలో ఉపయోగించడానికి తమ ఓడరేవుల ద్వారా ఆయుధాలు, ఇతర సరఫరాలు రవాణా అవుతుండడంపై మండిపడిన కార్మికులు వాటిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. బోలోగ్నాలో ప్రదర్శకులు హైవేని దిగ్బంధించారు. వాహనాలను అడ్డుకొని పోలీసులతో ఘర్షణకు దిగారు. దీంతో పోలీసులు నీటి ఫిరంగులను ప్రయోగించారు. రాజధాని రోమ్‌లో వేలాది మంది పాలస్తీనా అనుకూలవాదులు రైల్వే స్టేషన్ వద్దకు చేరుకొని ప్రదర్శన నిర్వహించారు. ప్రధాన రింగ్ రోడ్డును దిగ్బంధించారు. 'పాలస్తీనాకు విముక్తి కల్పించాలి', 'ప్రతి దానినీ అడ్డుకోండి' అంటూ నినాదాలు చేశారు. దక్షిణాన ఉన్న నాపుల్స్ నగరంలో ప్రదర్శకులు, పోలీసుల మధ్య ఘర్షణలు జరిగాయి. ప్రధాన రైల్వే స్టేషన్‌లోకి ప్రవేశించేందుకు నిరసనకారులు ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. అయినప్పటికీ కొందరు వారి కన్నుగప్పి రైల్వే పట్టాల పైకి చేరుకున్నారు. దీంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జెనోవా నగరంలో వేలాది మంది ప్రజలు పాలస్తీనా పతాకాలతో ప్రదర్శన జరిపారు.

నిరసన ప్రదర్శనల కారణంగా దేశంలో ప్రజా రవాణా స్తంభించిపోయింది. మిలన్‌లోని కీలక మెట్రో లైనును మూసివేశారు. తురిన్, బోలోగ్నా నగరాలలో యూనివర్సిటీ విద్యార్థులు తరగతి గదులలోకి అధ్యాపకులు రాకుండా అడ్డుకున్నారు. ఒకవైపు ఐరాస సర్వసభ్య సమావేశంలో పలు దేశాలు పాలస్తీనాను గుర్తిస్తుండగా మరోవైపు అనుకూల ప్రదర్శనలతో ఇటలీ మార్మోగిపోయింది. ప్రదర్శనకారులు విధ్వంసానికి పాల్పడ్డారంటూ ప్రధాని మెలోని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఓ పోస్ట్ పెట్టారు. ఇలాంటి చర్యలతో గాజా ప్రజల జీవితాలలో ఒక్క మార్పు కూడా రాదని శాపనార్థాలు పెట్టారు.

## గర్భిణీ స్త్రీలు ఆ డ్రగ్ వాడొద్దు



**న్యూయార్క్ – ప్రజా స్వేచ్ఛ**

గర్భిణీ స్త్రీలు పెయిన్ కిల్లర్ టైలినాల్ వాడవద్దు అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. టైలినాల్ వాడకం వల్ల ఆటిజం పిల్లలు పుట్టే అవకాశాలు ఉన్నట్లు ఆయన చెప్పారు. టైలినాల్ వల్లే అమెరికాలో ఆటిజం కేసులు పెరుగుతున్నట్లు ఆయన వెల్లడించారు. టైలినాల్‌కు, ఆటిజంకు లింకు ఉన్నట్లు అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నా.. ఆ అంశంపై నిపుణుల్లో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. సోమవారం వైట్‌హౌజ్ నుంచి ఆయన ప్రసంగించారు. మహిళలు అసిటమినోఫిన్ డ్రగ్‌ను వాడవద్దు అని ట్రంప్ పేర్కొన్నారు. టైలినాల్ బ్రాండ్ పేరుతో అమ్మే ఆ మందును ప్రెగ్నెన్సీ సమయంలో పూర్తిగా వాడకూడదని ఆయన తెలిపారు. వ్యాక్సిన్ల పట్ల కూడా ట్రంప్ కొంత ఆందోళన వ్యక్తం చేశారు.టైలినాల్‌ను ఇతర దేశాల్లో పారాసిటమాల్ మందుతో పోల్చుతారు. కానీ ఆ డ్రగ్ వల్ల ఆటిజం వస్తుందనడానికి ఆధారాలు లేవని కొందరు నిపుణులు అంటున్నారు. తొందరలోనే అమెరికా డాక్టర్లు ఇక టైలినాల్ పెయిన్ కిల్లర్‌ను సూచించరు అని ట్రంప్ తెలిపారు. ఆరోగ్యశాఖ మంత్రి రాబర్ట్ ఎఫ్ కెన్నడీ జూనియర్ కూడా ప్రకటన సమయంలో ఉన్నారు. అసిటమినోఫెన్ ఉన్న ఆ మందును కేవలం జ్వరం వచ్చిన సందర్భంలోనే మాత్రమే తీసుకోవాలని ట్రంప్ తన ప్రకటనలో సూచించారు.

## ఇజ్రాయిల్ దాడులు తీవ్రతరం

### గాజాలో 34 మంది మృతి
### ఐక్యరాజ్యసమితిలో చర్చ జరుగుతున్నదశలో ఆగని దమనకాండ



**గాజా – ప్రజా స్వేచ్ఛ**

ఓవైపు ఐక్యరాజ్యసమితిలో ఇజ్రాయిల్ దాష్టీకానికి వ్యతిరేకంగా గళమెత్తితే..మరోవైపు ఇజ్రాయిల్ మంగళవారం దాడులు తీవ్రతరం చేసింది.గాజా నగరంపై ఇజ్రాయిల్ వైమానిక దాడులు విధ్వంసం సృష్టించాయి. నగరానికి దక్షిణాన భూ బలగాలు ముందుకు దూసుకెళ్తూ..బాంబుల వర్షం కురిపించటంతో.. 34 మంది పాలస్తీనియన్లు మరణించారు. 2023 అక్టోబర్ నుంచి ఇజ్రాయిల్ గాజాపై చేసిన యుద్ధంలో కనీసం 65,382 మంది మరణించగా, 166,985 మంది గాయపడ్డారు. వేలాది మంది శిథిలాల కింద సమాధి అయి ఉంటారని భావిస్తున్నారు. అక్టోబర్ 7న జరిగిన దాడులలో ఇజ్రాయిల్‌లో మొత్తం 1,139 మంది మరణించారు . దాదాపు 200 మందిని బందీలుగా తీసుకెళ్లారు.

## సత్యేంద్ర జైన్‌కు షాక్

### మరో రూ.7.44 కోట్ల ఆస్తులను జప్తు చేసిన ఇడి



**న్యూఢిల్లీ – ప్రజా స్వేచ్ఛ**

ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు సత్యేంద్ర జైన్‌తో సంబంధం ఉన్న కంపెనీల ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) మనీలాండరింగ్ చట్టం కింద జప్తు చేసింది. తాజాగా అటాచ్ చేసిన ఆస్తుల మొత్తం విలువ సుమారు రూ. 7.44 కోట్లు ఉంటుందని అంచనా. సత్యేంద్ర జైన్, ఆయన సతీమణి పూనమ్ జైన్‌తో సహా ఇతరులుపై ఆదాయానికి మించి ఆస్తులు కేసును ఇడి విచారిస్తోంది. 2018లో సత్యేందర్ జైన్ యాజమాన్యంలోని, నియంత్రణలో ఉన్న కంపెనీలకు చెందిన రూ. 4.81 కోట్ల విలువైన స్థిరాస్తులను ఇడి తాత్కాలికంగా జప్తు చేసింది. ఈ కేసులో సమాచారాన్ని ఇడి సిబిఐతో పంచుకుంది. ఈ సమాచారం ఆధారంగా సిబిఐ కేసును మరింత దర్యాప్తు చేసింది. ఢిల్లీ మంత్రిగా ఉన్న కాలంలో సత్యేంద్ర జైన్ సంపాదించిన ఆస్తులను వివరిస్తూ అనుబంధ ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. ఆ అనుబంధ ఛార్జ్ షీట్ తర్వాత ఇడి రూ. 7.44 కోట్ల విలువైన స్థిరాస్తులను గుర్తించి అటాచ్ చేసింది. ఈ కేసులో ఇప్పటివరకు ఇడి మొత్తం రూ. 12.25 కోట్లు అటాచ్ చేసింది. ఈ కేసులో ఇడి త్వరలోనే అనుబంధ ప్రాసిక్యూషన్ ఫిర్యాదు దాఖలు చేయనున్నది.

## బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు మజ్లిస్ సమాయత్తం



**న్యూఢిల్లీ – ప్రజా స్వేచ్ఛ**


బిహార్ శాసనసభ ఎన్నికల్లో 30 నుంచి 35 స్థానాల్లో పోటీ చేయడానికి ఎంఐఎం ఏర్పాట్లు చేసుకుంటోంది. గత శాసనసభ(2020)ఎన్నికల్లో 25 స్థానాలకు పోటీ చేసి 5 స్థానాల్లో విజయం సాధించిన మజ్లిస్ ఈసారి అదనంగా మరో పది స్థానాల్లో అభ్యర్థులను బరిలో దించాలని చూస్తోంది. బిహార్‌లో అత్యంత వెనుకబడిన ప్రాంతమైన సీమాంచల్‌లో నివసిస్తున్న ముస్లిం మైనారిటీల ఓట్లతో విజయం సాధించవచ్చనే ధీమాతో మజ్లిస్ ఆ ప్రాంతంలోని నియోజకవర్గాల నుంచి అభ్యర్థులను పోటీలో దించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఎన్నికలు సమీపిస్తుండడంతో ఆ పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ ఈ నెల 24 నుంచి 27 వరకు నాలుగు రోజుల పాటు బిహార్‌లోని కిషన్‌గంజ్ నుంచి 'సీమాంచల్ న్యాయ యాత్ర' పేరుతో ప్రచారాన్ని ప్రారంభించనున్నట్లు మజ్లిస్ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

# దండకారణ్యానికి భారీగా బలగాలు

### కశ్మీర్ నుంచి తరలింపు..
### మావోయిస్టుల అగ్ర నాయకత్వం అంతమే లక్ష్యం

**న్యూఢిల్లీ – ప్రజా స్వేచ్ఛ**

మధ్యభారతంలో మావోయిస్టుల అంతమే లక్ష్యంగా విరుచుకుపడుతున్న కేంద్ర బలగాలు నిర్ణయాత్మక దాడులకు సిద్ధమవుతున్నాయి. నక్సల్స్ కదలికలు ఉన్న ఛత్తీసగఢ్, జార?ండ్, ఒడిశా, మహారాష్ట్రలకు మరిన్ని బలగాలను పంపించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులోభాగంగా అమర్‌నాథ్ యాత్ర కోసం జమ్మూకశ్మీర్‌లో నియమించిన కేంద్ర పోలీస్ సాయుధ బలగాల్లో (సీఏపీఎఫ్) ఇంకా అక్కడే ఉండిపోయిన వారిలో 80
 మేర మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలకు తరలించనున్నారు. ఈ విషయాన్ని సీఏపీఎఫలోని సీనియర్ అధికార వర్గాలు ధ్రువీకరించాయి. మావోయిస్టు నాయకత్వాన్ని భౌతికంగా బలహీనపరచడం...ఇప్పటికీ వారి చేతుల్లోని ప్రాంతాలను ఒక్కొక్కటిగా స్వాధీనంలోకి తెచ్చుకోవడం లక్ష్యంగా అదనపు బలగాలను కేటాయిస్తున్నట్లు తెలిపాయి. రాబోయే కొన్ని వారాల్లో



అవి ఎర్ర బీభత్స ప్రాంతాలకు (రెడ్‌జోన్) చేరుకుంటాయని తెలిపాయి. వచ్చే ఏడాది మార్చి 31 నాటికి మావోయిస్టుల రహిత భారత్‌ను నిర్మిస్తామని ఇప్పటికే కేంద్ర హోంశాఖ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రధాన నాయకత్వాన్ని బలహీనపరిచేందుకుగాను కేంద్ర కమిటీ సభ్యులపై గురిపెట్టి కేంద్ర బలగాలు దాడులు సాగిస్తున్నాయి. తాజాగా ఒకే ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యులు కట్టా రామచంద్రారెడ్డి (రాజుదాదా), కడారి సత్యనారాయణరెడ్డి (కోసా) మృతిచెందారు. ఈ ఏడాదిలో దాదాపు ఎనిమిదిమంది సీసీ సభ్యులను ఎన్‌కౌంటర్ చేశారు. ఒక సీసీ మెంబరు లొంగిపోయారు. నాయకుల్లో అధిక భాగం ఛత్తీసగఢ్, జార?ండ్, ఒడిశాల్లో తలదాచుకున్నట్టు కేంద్ర హోంశాఖ వద్ద సమాచారం ఉంది. ఈక్రమంలో ఈ మూడు రాష్ట్రాలపైనే దృష్టి పెట్టి.. అదనపు బలగాలను అక్కడకు అధికంగా తరలించాలని నిర్ణయించింది.

**కాల్పులవిరమణ.. ఓ ఎత్తుగడ**

మావోయిస్టులు చేస్తున్న కాల్పుల విరమణ ప్రతిపాదనను కేంద్ర బలగాలు తిరస్కరించాయి. బలగాల దృష్టిని మళ్లించడం కోసం ఒక ఎత్తుగడగా ఈ ప్రతిపాదన చేస్తున్నారని పెదవి విరిశాయి. ఇటువంటి ప్రతిపాదనలతో మావోయిస్టులు ముందుకురావడం కొత్తకాదని, వాటికి పెద్దగా సాధికారికత కూడా లేదని కేంద్ర హోంశాఖలోని సీనియర్ అధికార వర్గాలు తెలిపాయి. సీనియర్ నాయకులు చనిపోతుండటంతో ఇప్పటికే ఆత్మరక్షణలో పడిపోయిన మావోయిస్టులు ఇలాంటి ఎత్తుగడలు పన్నుతున్నారని ఈ వర్గాలు తెలిపాయి. దండకారణ్య కమిటీ, కేంద్ర కమిటీలో ఇంకా మిగిలిన నాయకుల పని కూడా పడతామని స్పష్టం చేశాయి.

## ఆల్మట్టి ఎత్తుపై
# సుప్రీంను ఆశ్రయిస్తాం

(మొదటి తరువాయి)

చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ తరపున సీనియర్ అడ్వకేట్ వైద్యనాథన్ మూడు రోజుల పాటు- వాదనలు వినిపిస్తున్నారు. కృష్ణా నది ప్రవాహం, క్యాచ్‌మెంట్ ఏరియా, జనాభా వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని తమకు 70 శాతం నీటి వాటా కేటాయించాలని కోరుతున్నామని చెప్పారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 555 టిఎంసిల నీటిని కేటాయించాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తోంది. గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలతో తాము ఏకీభవించడం లేదని, అందుకే ఫైల్ రీఓపెన్ చేసి మొదటి నుంచి వాదనలను వినిపిస్తున్నామని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. అండర్ సెక్షన్ 3 రిఫరెన్స్ పై ప్రస్తుతం విచారణ జరుగుతోందని, ఫిబ్రవరి నుంచి వాదనలు కొనసాగుతున్నాయని, ప్రస్తుతం తుది వాదనలు వినిపిస్తున్నామని తెలిపారు. ఈ వాదనలపై ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఇప్పటికే బ్రీఫింగ్ జరిగిందని, తెలంగాణకు రావాల్సిన నీటి వాటా కోసం పూర్తిస్థాయిలో పోరాడుతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# ప్రజల సొమ్ముతో నేతల విగ్రహాలా..?

(మొదటి తరువాయి)

కుమార్‌లతోకూడిన ధర్మాసం తమిళనాడు ప్రభుత్వంపై సీరియస్ అయ్యింది. "అసలు విగ్రహ ఏర్పాటునకు ప్రభుత్వ నిధులను ఎందుకు ఉపయోగించాలి?. మీ మాజీ నేతలను కీర్తించడానికి ప్రభుత్వ నిధులను ఎందుకు ఖర్చు చేయాలి?" అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఈ విషయంలో గతంలో మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వును సమర్థిస్తూ ప్రభుత్వ పిటిషన్‌ను కొట్టేసింది. అలాగే.. రాష్ట్ర ప్రభుత్వం తన అభ్యర్థనను ఉపసంహరించుకుని మళ్లీ హైకోర్టునే ఆశ్రయించాలని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. తిరునల్వేలి జిల్లాలోని వల్లియూర్ డైలీ వెజిటబుల్ మార్కెట్ ప్రధాన రహదారిలో ఉన్న పబ్లిక్ ఆర్చ్ ప్రవేశ ద్వారం వద్ద ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి కాంస్య విగ్రహం, నేమ్ బోర్డును ఏర్పాటు చేయాలని తమిళనాడు ప్రభుత్వం భావించింది. అయితే.. అది ప్రభుత్వ స్థలం. పబ్లిక్ ప్లేసుల్లో విగ్రహాలు, నేమ్ బోర్డులు వంటి నిర్మాణాలతో ట్రాఫిక్ ఇబ్బందులు, ప్రజలకు అసౌకర్యం, పైగా భద్రతాపరమైన సమస్యలు తలెత్తవచ్చని అభిప్రాయపడుతూ మద్రాస్ హైకోర్టు నిరాకరించింది. దీనిపై మద్రాస్ హైకోర్టు తీర్పున సవాల్ చేస్తూ.. తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. అక్కడా చుక్కెదురైంది.

# జిఎస్టీతో ముందే వచ్చిన దసరా,దీపావళి

(మొదటి తరువాయి)

మల్లేశ్వరస్వామిని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం మీడియాతో ఎంపీ రఘునందన్‌రావు మాట్లాడారు. అమ్మవారి ఆలయంలో దర్శన ఏర్పాట్లు- చాలా బాగున్నాయని వివరించారు. దసరా ఏర్పాట్లు బాగా చేసిన కలెక్టర్, ఆలయ సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఆలయ కమిటీలు ఇంకా వేసినట్లు- లేదని, త్వరలో వేస్తారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు ఎంపీ రఘునందన్‌రావు. జీఎస్టీ రూపంలో గతంలో ప్రజలపై విపరీతమైన భారాలు వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని మండిపడ్డారు. గతంలో కాఫీ మీద కూడా జీఎస్టీ 28 శాతం ఉండేదని గుర్తుచేశారు. దేశ ప్రజల కోసం పనిచేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి నిండు నూరేళ్ల ఆయుష్షు ఇవ్వాలని అమ్మవారిని కోరుకున్నానని పేర్కొన్నారు. 4 స్లాబులుగా ఉండే జీఎస్టీని 2 శ్లాబులుగా చేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకే దక్కుతుందని ఎంపీ రఘునందన్‌రావు పేర్కొన్నారు.

# ట్రంప్ చర్యలతో ఇంటాబయటా విమర్శలు

(మొదటి తరువాయి)

వర్కౌట్ అవుతుందా అనేది నాకు అర్థం కావడం లేదు. దీంతో అనేక కంపెనీలు ఎక్కువ ఉద్యోగాలను అవుట్‌సోర్సింగ్‌కు ఇచ్చేస్తాయని శశిథరూర్ పేర్కొన్నారు. ఇక, భారత దిగుమతులపై ట్రంప్ పెద్ద మొత్తంలో సుంకాలు విధించడంపైనా థరూర్ మాట్లాడారు. అనేక సమస్యల పరిష్కారానికి సుంకాలు అనేవి ఒక మాయా సాధనంగా ట్రంప్ భావిస్తున్నారన్నారు. ఈ టారిఫ్‌ల నుంచి వచ్చే బిలియన్ డాలర్లతో యూఎస్‌లో నెలకొన్న లోటును పూడ్చాలనేది ఆయన ఉద్దేశమై ఉంటుందన్నారు. అయితే, భారత్‌పై సుంకాల విధింపుతో ఆయనకు ఇక్కడ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైందన్నారు. భారత్‌ను ఉద్దేశిస్తూ తరచూ ట్వీట్లు పెట్టడం, ఆయన సలహాదారుడు నవారో అభ్యంతరకర వ్యాఖ్యలతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అయితే ట్రంప్ విధించిన టారిఫ్‌లు భారత్‌కు కాస్త ఎదురుదెబ్బేనన్నారు. అయితే, ప్రస్తుతం వాణిజ్య ఒప్పందానికి సంబంధించి చర్చలు జరుగుతున్న విషయాన్ని గుర్తు చేశారు. త్వరలోనే ఇరుదేశాల మధ్య సంబంధాలు మెరుగుపడతాయని తాను భావిస్తున్నట్లు- తెలిపారు. ట్రంప్ కూడా పట్టుదలకు పోయి సాధించేదేమీ ఉండదన్నారు. చివరగా దేశంలోనే ఆయన విర్శలకు గురికాక తప్పదన్నారు. ം

# కేటీఆర్‌కు అరుదైన గౌరవం

(మొదటి తరువాయి)

భవిష్యత్ ఆరోగ్య సంరక్షణపై చర్చించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. ఈ సదస్సులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వ్యక్తిగత వైద్యం, డిజిటల్ హెల్త్‌కేర్ ఆవిష్కరణలు, సమీకృత వైద్య సంరక్షణ, ప్రపంచవ్యాప్తంగా మెరుగైన ఆరోగ్య సేవలకు మార్గాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చిస్తారు. ఈ అంతర్జాతీయ కార్యక్రమంలో కేటీ-ఆర్ కీలకోపన్యాసం ఇవ్వనున్నారు. తెలంగాణలో -టె-క్నాలజీ ఆధారిత పాలన, ఆవిష్కరణలతో కూడిన అభివృద్ధి, ఆరోగ్య రంగంలో తీసుకువచ్చిన విధానాలు ప్రపంచ ప్రజలకు ఎంతో విలువైనవిగా ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ఆహ్వానాన్ని కేటీఆర్ అంగీకరించినందుకు టచ్-ఎ-లైఫ్ ఫౌండేషన్ ధన్యవాదాలు తెలిపింది. హెల్త్‌ఫెస్ట్ 2025లో ఆయన భాగస్వామ్యం ఈ వేదికపై అర్థవంతమైన చర్చలకు దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# భారత్-పాక్ యుద్ధాన్ని నేనే ఆపా..

(మొదటి తరువాయి)

చెప్పారు. తాజాగా మరోసారి యూఎన్ జనరల్ అసెంబ్లీలో ప్రకటించారు. భారత్-పాక్ యుద్ధంతో పాటు ఇజ్రాయెల్-ఇరాన్, కాంబోడియా-థాయ్‌లాండ్, కొసోవో-సెర్బియా, కాంగో-రువాండా, ఈజిప్ట్-ఇథియోపియా, ఆర్మేనియా-అజర్‌బైజాన్ యుద్ధాలను ఆపినట్లు చెప్పుకొచ్చారు. ఏ దేశం, ఏ అధ్యక్షుడు, ఏ ప్రధాని యుద్ధాలు ఆపే ప్రయత్నం చేయలేదని.. గతంలో ఎన్నడూ లేనివిధంగా కేవలం ఏడు నెలల్లో ఏడు యుద్ధాలను ఆపినట్లు ట్రంప్ తెలిపారు. దేశాల మధ్య యుద్ధాలను ఆపడం గౌరవంగా భావిస్తున్నానని.. ఐక్యరాజ్య సమితి చేయాల్సిన పనులను తాను చేయాల్సి రావడం బాధాకరమన్నారు.

### యుద్ధాలు ఆపేందుకు చర్చలు జరిపా..

ఏ విషయంలోనూ ఐక్యరాజ్య సమితి సహాయం చేసేందుకు ప్రయత్నించలేదని.. యుద్ధాలు ఆపేందుకు ఆయా ఆదేశాల నాయకులతో చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు. ఒప్పందం ఖరారులో సహకరానికి యూఎన్ నుంచి ఫోన్ కాల్ కూడా రాలేదన్నారు. ఈ సందర్భంగా భారత్‌పై మరోసారి ట్రంప్ విమర్శలు గుప్పించారు. భారతదేశం, చైనాలు రష్యా నుంచి చమురు కొనుగోలు చేసినందుకు కూడా ఆయన విమర్శించారు. సుంకాలు, అణ్వాయుధాలు, అక్రమ వలసలు అనేక అంశాలను ఆయన ప్రస్తావించారు. రష్యా చమురును కొనుగోలు చేయడం ద్వారా ఉక్రెయిన్‌లో జరుగుతున్న రష్యా యుద్ధానికి చైనా, భారతదేశం నిధులు సమకూరుస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు ఆరోపించారు. నాటో దేశాలు కూడా రష్యా ఇంధనం, రష్యన్ ఇంధన ఉత్పత్తులపై మరిన్ని ఆంక్షలు విధించలేదని ట్రంప్ ఆరోపించారు. ఈ విషయం రెండు వారాల కిందట తనకు తెలిసిందని.. దానిపై తాను సంతోషంగా లేనన్నారు. వారంతా యుద్ధాలకు నిధులు సమకూరుస్తున్నారని.. యుద్ధం ముగించేందుకు రష్యా ఒప్పందం చేసుకునేందుకు సిద్ధంగా లేకపోతే కఠినమైన సుంకాలు విధించేందుకు అమెరికా సిద్ధంగా ఉందన్నారు.

### వ్యాపారానికి అమెరికా ఉత్తమ దేశం..

ఈ నిర్ణయం చాలా త్వరగా రక్తపాతాన్ని ఆపేస్తుందని తాను నమ్ముతున్నానని.. సుంకాలు ప్రభావవంతంగా ఉండాలంటే.. యూరోపియన్ దేశాలు అదే చర్యలు తీసుకోవాలని, అమెరికాతో కలవాలన్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ బలమైందని.. సరిహద్దులు కూడా బలమైనవని తెలిపారు. సైన్యంతో పాటు స్నేహం సైతం బలమైందని పేర్కొన్నారు. ఇది అమెరికా స్వర్ణయుగమని ట్రంప్ పేర్కొన్నారు. భూమిపై వ్యాపారం చేయడానికి అమెరికా ఉత్తమ దేశమని.. అమెరికాను గతంలో ఎన్నడూ లేని విధంగా గౌరవిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఐక్యరాజ్య సమితిని విమర్శించారు. ఐక్యరాజ్యసమితికి అపారమైన సామర్థ్యం ఉందని నేను ఎప్పుడూ చెబుతూనే ఉన్నానని.. కానీ అది ఆ సామర్థ్యాన్ని చేరుకోవడానికి దగ్గరగా కూడా లేదన్నారు. ఐక్యరాజ్యసమితి ఖాళీగా ఉందని.. యుద్ధాలను అంతం చేయడంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఐక్యరాజ్యసమితిలో పాలస్తీనాకు స్టేట్ హోదా ఇవ్వాలనే ప్రతిపాదనను ట్రంప్ తిరస్కరించారు. గాజాలో యుద్ధం వెంటనే ఆగిపోవాలన్నారు. 20 మంది బందీలను ఎటువంటి ఆలస్యం లేకుండా విడుదల చేయాలన్నారు. ట్రంప్ అధ్యక్షుడు ట్రంప్ తన ప్రసంగాన్ని ప్రారంభించిన సమయంలో టెలిప్రాంప్టర్ సరిగా పని చేయలేదు. టెలిప్రాంప్టర్ లేకుండా మాట్లాడటానికి తనకు అభ్యంతరం లేదని ట్రంప్.. దాన్ని నిర్వహిస్తున్నారో వారు ఇబ్బందుల్లో ఉన్నారని తాను చెప్పగలనని పేర్కొన్నారు.

# ఈసారి జాతరను గొప్పగా చేసుకుందాం

(మొదటి తరువాయి)

పనులపై అధికారులతో సమీక్షించారు. అనంతరం ఏర్పాటు-చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఆలయ అభివృద్ధి బాధ్యతతో కూడిన భావోద్వేగమని పేర్కొన్నారు. ఈ పనులతో మంత్రి సీతక్కతోపాటు- తన జన్మ ధన్యమైనట్లేనన్నారు. సమ్మక్క- సారలమ్మ ఆశీస్సులతో 2023 ఫిబ్రవరి 6న ఇక్కడినుంచే పాదయాత్ర మొదలు పెట్టా. తెలంగాణకు పట్టిన చీడపీడలను వదిలించేందుకు ఈ గడ్డపై నుంచి అడుగులు వేశాం. ఆనాడు పాలకులు సమ్మక్క - సారలమ్మ ఆలయ అభివృద్ధిపై వివక్ష చూపారు. కానీ, మా ప్రభుత్వం ఎన్ని రూ.కోట్లయినా మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉంది. ఆదివాసులను, పూజారులను, సంప్రదాయ కుటుంబాలను ఇందులో భాగస్వాములను చేస్తున్నాం అని అన్నారు. సమ్మక్క, సారలమ్మ ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. స్థానికుల అభిప్రాయాలు తెలుసుకొనేందుకే ఇక్కడికి వచ్చానని వివరించారు. 100 రోజుల్లో పనులు పూర్తయ్యేలా అధికారులు చూడాలి. రాతి కట్టడాలతోనే నిర్మాణాలు ఉండేలా డిజైన్లు రూపొందించాం. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొనేలా నిర్మాణాల రూపకల్పన చేశాం. జంపన్నవాగులో నీరు నిల్వ ఉండేలా ప్రణాళికలు రూపొందించాలి. రాబోయే వంద రోజుల్లో నిష్ఠతో పనులు పూర్తి చేయాలి. రాతి కట్టడాలే నిర్మిస్తాం. మహా జాతర నాటికి పనులు పూర్తి చేస్తాం. స్థానికుల భాగస్వామ్యం, సహకారంతోనే ఇది సాధ్యం. మహా జాతరకు మళ్లీ వస్తా. ఈసారి జాతరను గొప్పగా చేసుకుందాం అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అంతకుముందు మేడారం ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో భాగంగా పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలను సీఎం రేవంత్ తెలుసుకున్నారు. పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మలు. ఆ అమ్మవార్ల ఆశీర్వాదంతో ప్రజాప్రభుత్వం ఏర్పడింది. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి వనదేవతలను సందర్శిస్తున్నా. ప్రకృతి వైపరీత్యాలనూ తట్టు-కునేలా శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. సంప్రదాయంలో వీసమెత్తు కూడా తేడా రాకుండా ఉండాలనేదే మా అభిమతం. ఆదివాసీ పోరాట చరిత్రను, స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించేలా పనిచేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అలయ అభివృద్ధి, విస్తరణకు సంబంధించిన ప్రణాళికలు, డిజైన్‌లను అధికారులు పూజారులకు, ఆదివాసీ సంఘాలకు వివరించారు. ఈ ప్రణాళికలపై ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలు తెలుసుకున్న సీఎం, వారి ఏకాభిప్రాయం పొందిన తర్వాతనే పనులు ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆయన ఆదివాసీల సంస్కృతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు- స్పష్టం చేశారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని, వారి సంప్రదాయాలు, విశ్వాసాలను పరిగణనలోకి తీసుకుని మాత్రమే ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని.. వారి సంప్రదాయంలో ఏమాత్రం మార్పు రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధిని డబ్బులతో కాకుండా భక్తితో చూడాలని, ఈ నమ్మకాన్ని మరింత పెంచేలా పనులు జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పనులు వంద రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉందని, పనులను పూర్తి చేసే బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు. జంపన్న వాగులో నీరు నిల్వ ఉండేలా చెక్‌డ్యామ్‌లు నిర్మించాలని సాగునీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఇంకా ఆలయ అభివృద్ధి కోసం ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు- చేయాలని కూడా సూచించారు. తన రాజకీయ ప్రస్థానం గురించి మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా ఎన్ని-కై-నప్పటి నుంచి అమ్మవార్లను దర్శించుకుంటున్నానని అమ్మవార్ల ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని పేర్కొన్నారు. ఆదివాసీల పోరాటానికి సమ్మక్క, సారలమ్మలు స్ఫూర్తి అని కొనియాడారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని పేర్కొంటూ, వారి సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఐటీడీఏ ప్రాంతాల్లో అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు చెప్పారు. ఏ సంక్షేమ పథకం అయినా ఆదివాసీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్నామని అన్నారు. సమ్మక్క సారక్కల గద్దెల అభివృద్ధి, ప్రాంగణ పునర్నిర్మాణం మా జీవితంలో గొప్ప ఘట్టం. ఆలయ అభివృద్ధికి ఎన్ని కోట్లయినా ప్రభుత్వం మంజూరు చేసేందుకు సిద్ధం. ఈ కార్యక్రమంలో ఆదివాసీలు, పూజారులు, సంప్రదాయ కుటుంబాలందరినీ భాగస్వాములను చేస్తున్నాం అని స్పష్టం చేశారు. మహాజాతరకు ముందే పనులు పూర్తిచేసేలా అధికారులు పగలు, రాత్రి పనిచేయాలని ఆదేశించారు. భక్తితో, సమ్మక్క మాలధారణ చేసినట్లుగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అదే సమయంలో, కేంద్రంపై విరుచుకుపడిన సీఎం రేవంత్ రెడ్డి, కుంభమేళాకు వేలకోట్లు- ఇస్తున్న కేంద్రం, ఆదివాసీ కుంభమేళా మేడారం జాతరకు నిధులు ఎందుకు ఇవ్వడంలేదు? జాతీయ స్థాయిలో మేడారం జాతరకు గుర్తింపు ఇవ్వాలని, నిధులు మంజూరు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నాం' అని స్పష్టం చేశారు. మహాజాతర సమయంలో తిరిగి వచ్చి, ఈ జాతరను మరింత ఘనంగా నిర్వహిస్తామని భక్తులకు హామీ ఇచ్చారు.చివరగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయ పూజారులను సత్కరించారు. అలాగే ఆయన నిలువెత్తు బంగారాన్ని అమ్మవారికి సమర్పించారు.

# కేసీఆర్ కుటుంబ జల్సాలకు రాష్ట్రం తాకట్టు

(మొదటి తరువాయి)

పాలకులు చేసిన 26 వేల కోట్ల అప్పుకు 11.50 శాతం ఉన్న వడ్డీని 8 శాతానికి తగ్గించామని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం క్యాబినెట్ పనిచేస్తున్న తీరును చూసి రాష్ట్రవ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు.ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జిల్లా నాయకులే కాదు.. ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ లో చేరడానికి వస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని, వారి కుటుంబ అవసరాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు- పెట్టారని మండిపడ్డారు. అప్పుల భారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేసేందుకు ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రిని పలుమార్లు కలిశామని చెప్పారు. రాష్ట్ర ప్రజలు ఉప్పు, పప్పు ఏది కొనుగోలు చేసినా పన్ను చెల్లిస్తున్నారని, ఆ పన్నులతోనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర ఖజానాలోని ప్రతి పైసాకు అధికారులు జవాబుదారీగా ఉండాలని సూచించారు. ఉద్యోగులు సకల జనుల సమ్మె చేసి ప్రత్యేక రాష్ట్రం కోసం కృషి చేస్తే గత పాలకులు ఉద్యోగులకు సంబంధించిన రూ.15 వేల కోట్ల బకాయిలు చెల్లించలేదని వెల్లడించారు. తమప్రభుత్వం రాగానే నెలకు రూ.700 కోట్ల చొప్పున ఉద్యోగుల బకాయిలు చెల్లించుకుంటూ వస్తున్నామని వివరించారు. పదేండ్లలో రాష్ట్రంలో ఒక బడి, రోడ్డు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రజలకు దక్కలేదన్నారు. గోదావరిపై లక్ష కోట్లు- అప్పు తెచ్చి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని వివరించారు.

# మిషన్ భగీరథతో 42వేల కోట్లు వృధా

(మొదటి తరువాయి)

కార్యాలయంలో 82 మంది లబ్ధిదారులకు మంగళవారం కల్యాణలక్ష్మి, షాది ముభారక్ చెక్కులను మంత్రి వివేక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అక్రమ కేసులు, అక్రమ అరెస్టులతో కేసీఆర్ రాచరిక పాలన సాగించాడని విమర్శించారు. పదేండ్లలో రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల్లో ముంచాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.8లక్షల కోట్ల అప్పుకు నెలకు రూ.5 వేల కోట్ల వడ్డీ కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. కేసీఆర్ తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో తెలంగాణ రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో కేవలం బీఆర్ఎస్ లీడర్లకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశానని తెలిపారు. 9 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేండ్లలో ఒక్క రేషన్ కార్డు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 17 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని తెలిపారు.

# కోల్‌కతాలో కుంభవృష్టి

(మొదటి తరువాయి)

కోల్‌కతాలోని తంతానియాలో 195 మీ.మీ వర్షపాతం నమోదైందని తెలిపింది. తెల్లవారుజామున 2,30 గంటల నుంచి 5.30 గంటల మధ్యే ఎక్కువ వర్షపాతం నమోదయిందని పేర్కొంది. వర్షాల కారణంగా బుధ, గురువారాల్లో రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించారు. దీంతో దసరా సెలవులు రెండు రోజుల ముందే ప్రారంభమయ్యాయి. ఈ నెల 26 నుంచి దసరా సెలవులను ఇప్పటికే ప్రకటించారు. రైల్వే ట్రాక్‌లు పూర్తిగా నీటితో నిండిపోవడంతో మెట్రో సర్వీస్‌తో పాటు, హౌరా, కొల్‌కతా టెర్మినల్ స్టేషన్లకు రైలు సేవలను నిలిపివేశారు. విమాన ప్రయాణం కూడా తీవ్రంగా ప్రభావితమైంది. కనీసం 30 విమానాలు రద్దు చేశారు. మరో 31 విమానాలు ఆలస్యంగా నడిచాయి. కాగా, సోమవారం ఈశాన్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 25 నాటికి ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది.

## సంపాదకీయం

# భారత్‌ను ఆర్థికంగా దెబ్బతీయడమే ట్రంప్ లక్ష్యం !

ట్రంప్ టారిఫ్‌లు, వీసా ఫీజులు అంతా కూడా కేవలం భారత్‌ను దృష్టిలో పెట్టుకుని చేస్తున్నవే. భారత్ ఆర్థిక మూలాలలను దెబ్బతీయడమే ప్రధాన లక్ష్యంగా కనిపిస్తున్నాయి. అమెరికాకు మోకరిల్లాలే తప్ప కాలర్ ఎగరేసుకుని తిరగరాదన్న ఆధిపత్య ధోరణి ట్రంప్‌లో కనిపిస్తోంది. రష్యా నుంచి చమురు దిగుమతి అన్నది ఒక సాకు మాత్రమే. భారత్ ఆర్థిక శక్తిగా ఎదగడాన్ని జీర్ణించుకోలేక పోతున్నాడు. ఇందులో ఎలాంటి సందేహం అక్కర్లేదు. ఓట్ల కోసం భారత్‌ను,ఎన్నారైల కాల్లావేళ్లా పడి,మోడీతో చెలిమిని నటించిన ట్రంప్ గెలిచాక గేర్ మార్చడం వెనక సొంత ప్రయోజనాలు అనేకం ఉన్నాయి. భారత్ ఆర్థికంగా ఎదిగితే తమకు పోటీదారు అవుతుందన్న బెంగ ప్రధానంగా ఉంది. దీనికితోడు సైనికంగా స్వయం సమృద్దిని సాధించడానికి కూడా ట్రంప్ తట్టుకోలేక పోతున్నాడు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ తరవాత ఆయనలో అసహనం పెరిగింది.భారత్ సైనిక సత్తాచాటడం స్వదేశీ ఆయుధాలతోనే పాక్ పీచమణిచింది. పాక్‌లో స్థావరం ఏర్పాటు చేసుకోవాలనుకుంటున్న అమెరికాకు ఇది గిట్టడం లేదు. పాక్‌కు తాము సరఫరా చేసిన ఆయుధా లు కూడా పనిచేయకపోవడం అవమానంగా భావిస్తోంది. ఈక్రమంలోనే పాక్ ఆర్మీ చీఫ్‌ను పిలిచి ట్రంప్ మరీ చంకన కూర్చోబెట్టుకున్నారు. పాక్‌తో వాణిజ్యం మొదలు పెట్టారు. పాక్ ఆయిల్ అమ్మకం దారుగా ఎదుగుతుందని, భారత్ కూడా కొనాల్సి వస్తుందని బెదరించారు. ఇలా చేస్తూనే 50శాతం సుంకాలను ఎకాఎకిన పెంచేశారు. అమెరికన్ వ్యవసాయ ఉత్పత్తులను కొనేలా ఒత్తిడి తెస్తున్నారు. మొత్తంగా భారత్ మార్కెట్‌ను దెబ్బతీసే కుట్ర కూడా ఇందులో దాగివుంది. ఇదే క్రమంలో వీసా పిడుగులు కురిపించారు. ఒక్కసారిగా ఉలిక్కి పడేలా చేశారు. ఓ రకంగా ఇదో బెదరింపు చర్యగా చూడాలి. 70శాతం పైగా హెచ్-1 వీసాదారులు భారతీయులు. అందుకే దీని ఫీజును అమాంతంగా లక్ష డాలర్లు చేశారు. తొలిరోజు ప్రకటన చేసే సమయంలో అక్కడి కామర్స్ మినిస్టర్ ఇది ఏడాదికోమారు ఉంటుందని, వెంటనే అమల్లోకి వస్తుందని ప్రకటించారు. దీంతో అమెరికాలో ఉన్న భారతీయ వీసాదారులు భయపడ్డారు. తరవాత ప్రెస్ సెక్రటరీ విడుదల చేసిన నోట్‌లో పూర్తి భిన్నంగా ఉంది. లక్ష డాలర్ల ఫీజు కొత్త వారికేనని, పాతవారికి, రెన్యువల్ చేసుకునే వారికి లేదని,ఇది వచ్చే యేడు నుంచి అమల్లోకి వస్తుందని వివరణ ఇచ్చారు.మొత్తంగా ఇదంతా భారత్‌ను దృష్టిలో పెట్టుకుని చేస్తున్నవే అని తేలింది. ఈ క్రమంలో భారత్ కూడా అప్రమత్తంగా ఉండాలి. దేశీయంగా మన టెక్నాలజీకి పదను పెట్టాలి. మన దగ్గరే ఉద్యోగావకాశాలు పెంచాలి. ఓ రకంగా చెప్పాలంటే ట్రంప్‌తో పాటు, పాక్ కూడా మోడీ తీసుకుంటున్న చర్యలను వ్యతిరేకి స్తున్నాయి. అందుకే పాక్ అమెరికాకు మరింత దగ్గరకావడానికి అవకాశం వచ్చింది. ఒసామాబిన్ లాడెన్ ఉగ్రచర్యలను ట్రంప్ మరచిపోయారు. పాక్‌ను దువ్వి పాలు పోస్తున్నారు. దీనికి అమెరికా మూల్యం చెల్లించుకోక తప్పదు. పాక్ కూడా అమెరికా అండతో భారత్‌పై మరింత కాలుదువ్వే అవకాశాలు ఉన్నాయి. ఉగ్రచర్యలను ప్రేరేపించవచ్చు. ఎందుకంటే మోడీ ఉన్నంత కాలం తమదేశం స్వేచ్ఛగా ఉంటుందన్న నమ్మకం కోల్పోయింది. గతంతో పోలిస్తే మోడీ పాక్ పట్ల కఠినంగానే ఉంటున్నారు. అణుబెదిరింపులను పూచికపుల్లతో తీసేసారు. ప్రతిగా ఘాటుగా సమాధానం ఇస్తున్నారు.మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంనుంచి దిగిపోవాలని పాక్ చూస్తోంది. అందుకు ఇప్పుడు పాకిస్తాన్‌తో సంబంధాలు మోడీకి ముందు, మోడీకి తర్వాత అన్నట్లుగా మారాయి. గతంలో పాకిస్తాన్ ఎన్ని ఉగ్రవాద దాడులు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాలు కానీ, అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం కానీ దౌత్య సంబంధాలను పూర్తిస్థాయిలో తగ్గించుకునే ప్రయత్నంచేయలేదు. పాకిస్తాన్ పట్ల విదేశాంగ విధానంలో ఎలాంటి మార్పులు చేయలేదు. పాకిస్తాన్‌లో పౌర ప్రభుత్వం ఉన్నా, సైనిక ప్రభుత్వం ఉన్నా దౌత్య సంబంధాలు బాగానే ఉన్నాయి. కొన్ని సార్లు బ్యాక్-ఛానెల్ దౌత్యం ద్వారా రెండు దేశాలు సంబంధాలు నెరిపాయి. 2014లో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత, స్వయంగా అప్పటి పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఇంట్లో శుభకార్యం ఉంటే లాహోర్ వెళ్లాడు. పాక్‌కి స్నేహ హస్తం చాచారు. కానీ, యథావిధిగా పాకిస్తాన్ తన బుద్ధి చూపిస్తూ వచ్చింది. పఠాన్ కోట్, ఉరీ, పుల్వామా, పహల్గామ్ ఇలా ఉగ్రవాద దాడులకు పాల్పడుతూనే ఉంది.ఇన్నాళ్లు పాకిస్తాన్‌కు ఓ ధీమా ఉండేది. భారత్‌పై దాడి చేస్తే, పాకిస్తాన్‌ను నిందిం చడం, ఆ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోరనే ధీమాతో ఉండేది. కానీ, మొదటిసారిగా ఉరీ దాడి తర్వాత, భారత సైన్యం పీఓకేలోకి వెళ్లి సర్జికల్ స్ట్రయిక్స్ చేసింది. పుల్వామా దాడి తర్వాత బాలాకోట్ స్ట్రయిక్స్ చేసింది. తాజాగా, పహల్గామ్ దాడి తర్వాత పాకిస్తాన్‌పై ఆపరేషన్ సిందూర్ తో పాక్ సైన్యం ఎయిర్ బేసులతో పాటు-, పాకిస్తాన్ లోపల ఉన్న ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. ఇలా భారత్ ప్రతీకారం తీర్చు కోవడం అనేది, మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాతే జరుగుతుండటంతో పాకిస్తాన్, ప్రస్తుత ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కొన్ని సందర్భాల్లో కాంగ్రెస్, రాహుల్ గాంధీలను పాక్ నాయకులు, ఆ దేశ సెలబ్రిటీలు ప్రశంసించడం చూస్తుంటే, అప్పటి యూపీఏ హయాంలోనే మా పరిస్థితి బాగుండేది అని భావిస్తున్నట్లు- కనిపిస్తోంది. అంతేగాకుండా మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నట్లు పాక్ పాలకు తీరును బట్టి అర్థం అవుతోంది. పాకిస్తాన్‌తో 1965, 1971, 1999 కార్గిల్ వార్ సమయాల్లో కూడా మన దేశం పాకిస్తాన్‌తో దౌత్య సంబంధాలను ఎప్పుడూ పూర్తిగా తెంచుకోలేదు. పాక్‌కి ఆధారమైన సిందూ నది ఒప్పందంను ఎప్పుడూ నిలుపుదల చేయలేదు. కానీ మోడీ వచ్చిన తర్వాత దాయాదికి క్లియర్ మెసేజ్ ఇచ్చారు. రక్తం, నీరు కలిసి ప్రవహించవని చెప్పి, సిందూ ఒప్పందాన్ని నిలిపేశారు. దీంతో ఒక్కసారిగా పాకిస్తాన్ లో హాహాకారాలు మొదలయ్యాయి. ఉగ్రవాదం, చర్చలు కలిసి సాగే ప్రసక్తే లేని స్పష్టం చేశారు. ఉగ్రవాదం, వాణిజ్యం కలిసి సాగవని చెప్పారు. అలాగే మనదేశంలో కూడా మోడీ రాకతో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ లభించింది. సరిహద్దు ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు, పాక్ కవ్వింపులను ధీటుగా ఎదుర్కొనేం దుకు ఎలాంటి అనుమతులు అక్కర లేకుండా వెంటనే నిర్ణయం తీసుకునే వెసులుబాటు సైన్యానికి కల్పించారు. గతంలో సరిహద్దుల వెంబడి పాక్ సైన్యం కాల్పులు జరపడం, మన సైనికుల్ని అపహరించి తలలు నరికిన సందర్భాలు ఉన్నాయి. కానీ మోడీ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత పాక్ యాక్షన్‌కు అంతకన్నా సీరియస్ రియాక్షన్ ఉంటుందని తన చర్యల ద్వారా స్పష్టం చేశారు. దీంతో సైన్యం కూడా పాక్‌ని ఎప్పటికప్పుడు దెబ్బ తీస్తుంది. ఇన్నాళ్లు, పాకిస్తాన్ తన అణ్వాయుధాలను చూపిస్తూ బ్లాక్‌మెయిల్ చేసేది, ఆపరేషన్ సిందూర్‌తో ఇక ఈ బ్లాక్‌మెయిల్‌ని సహించేది లేదని భారత్ స్పష్టం చేసింది. పాక్ అణ్వాయుధాలు నిల్వ చేస్తారనే ప్రచారం ఉన్న కిరాణా హిల్స్ సమీపంలో భారత్ దాడులు చేసి గట్టి సందేశం ఇచ్చింది.

# మేడారం జాతరకు జాతీయ పండుగ హోదా ఇవ్వాలి

**కంద్రం నిధులు కేటాయించాలి**
**ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులు**
**పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మ**
**ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం :**
**మేడారం పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి**
**అభివృద్ధి పనులపై సమీక్ష**







తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**గోవిందరావుపేట - ప్రజా స్వేచ్ఛ**
మేడారం జాతరకు జాతీయ పండుగ హౌదా కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు కేంద్రం నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులని , సమ్మక్క సారలమ్మ జాతర పోరాటానికి, పౌరుషానికి ప్రతీకలని చెప్పారు. మేడారం ఆలయ అభివృద్ధిలో ఖర్చుకు వెనకాడబోమన్నారు. ఆలయాన్ని రాతి కట్టడాలతో నిర్మిస్తామనీ, మహా జాతర నాటికి పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. మంగళవారం ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలం మేడారంలో మధ్యాహ్నం 12.27 గంటలకు హెలికాప్టర్‌లో సీఎంతో పాటు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి చేరుకోగా.. మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కొండా సురేఖ, ధనసరి సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య, మహబూబాబాద్, వరంగల్ ఎంపీలు పోరిక బాలరాం నాయక్, డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ శబరిష్.. పుష్ప గుచ్చాలిచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం కమాండ్ కంట్రోల్ రూం ప్రాంగణంలో సీఎం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

అక్కడ నుంచి గిరిజన కొమ్ము కోయ నృత్యంతో, గిరిజన సంప్రదాయం ప్రకారం సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్దకు సీఎం చేరుకున్నారు. వనదేవతలను దర్శించుకుని, 68 కేజీల నిలువెత్తు బంగారం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణం విస్తరణ, పున:నిర్మాణం చేయనున్న పనులను సీఎం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు, సీనియర్ అధికారులు, పూజారులతో ఆలయ అభివృద్ధి, విస్తరణ ప్రణాళికలపై సమీక్ష నిర్వహించారు. అధికారులు రూపొందించిన మాస్టర్ ప్లాన్, విస్తరణ డిజైన్లను పూజారులు, ఆదివాసీ సంఘాలకు వివరించారు. ఈ ప్రణాళికలకు అందరూ ఏకగ్రీవంగా అంగీకరించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించి పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి ఆదివాసీ సంఘాలు తీసుకువచ్చాయి. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ%ా% ఆలయ ఆవరణలోని చెట్లను సంరక్షించుకుంటూనే విస్తరణ ప్రక్రియను కొనసాగించాలని తెలిపారు. అభివృద్ధి పనులను వంద రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మహా జాతర నాటికి పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రాతి కట్టడాలతో నిర్మాణాలు చేపట్టాలని, ప్రకృతికి దగ్గరగా ఆలయం ఉండేలా చూడాలని సూచించారు. జంపన్న వాగులో నీటి నిల్వలు ఉండేలా చెక్‌డ్యామ్‌లు నిర్మించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులకు నిధులు "గ్రీన్ ఛానల్"లో విడుదల చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పనులను పూర్తి చేయించాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధిలో భాగస్వాము లైన వారి జన్మ ధన్యమవు తుందని, భక్తితో, నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. అనంతరం మేడారంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. మేడారం జాతర ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతర అని, ఇది తెలంగాణ ప్రజల ఆత్మీయత, భక్తి, సంప్రదాయాలకు ప్రతీక అని సీఎం తెలిపారు. సమ్మక్క, సారలమ్మల ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, గతంలో తాను ఈ గడ్డ నుంచే పాదయాత్ర ప్రారంభించానని గుర్తు చేసుకున్నారు. మేడారం జాతరకు జాతీయ పండుగ హౌదా కల్పించి నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కుంభమేళాకు వేల కోట్లు కేటాయిస్తున్నప్పుడు మేడారం జాతరకు ఎందుకు కేటాయించరని, దీనిపై కిషన్‌రెడ్డి ప్రధానిని ఒప్పించి నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. మేడారం మహా జాతరకు మళ్లీ వస్తానని.. ఈసారి జాతరను గొప్పగా చేసుకుందామని అన్నారు.

# భారత్‌తో సంబంధాలు చాలా ముఖ్యం

**అమెరికా విదేశాంగమంత్రి మార్కో రూబియో**
**న్యూయార్క్‌లో 80వ యూఎన్ సర్వసభ్య సమావేశంలో**
**భారత విదేశాంగ మంత్రి జై శంకర్‌తో భేటీ**




**న్యూయార్క్ - ప్రజా స్వేచ్ఛ**
భారత్ అమెరికాకు చాలా ముఖ్యమైనదని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో తెలిపారు. న్యూయార్క్ ప్యాలెస్‌లో 80వ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం సందర్భంగా భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌ను కలిసిన రూబియో పైవిధంగా వ్యాఖ్యానించారు. వాణిజ్యం, రక్షణ శక్తితో సహా అనేక ద్వైపాక్షిక అంశాలపై చర్చించినట్టు ఆయన తెలిపారు. ఓవైపు భారత దిగుమతులపై అమెరికా భారీ సుంకాలు విధిస్తున్న నేపథ్యంలో ఇరువురి విదేశాంగ మంత్రుల భేటీ ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.దాదాపు గంట సేపు జరిగిన ఈ సమావేశం వాణిజ్యం, రక్షణ, ఇంధనం, ఔషధాలు వంటి ఖనిజాలు, ద్వైపాక్షిక అంశాలపై కీలక చర్చలు జరిపామని రూబియో తెలిపారు. ఈ సందర్భంగా యూఎన్‌జీఏలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశమయ్యానని మార్కో రూబియో ఎక్స్‌లో పోస్టు చేశారు. భారత్‌తో సంబంధాలు యూఎస్‌కు కీలకమని రూబియో పేర్కొన్నారని ఆ దేశ విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిసింది. క్వాడ్‌తో సహా ఇండో- పసిఫిక్ ప్రాంతాలను ప్రోత్సహించేందుకు అమెరికా- భారత్ కలిసి పనిచేసేందుకు రూబియో, జైశంకర్‌లు అంగీకరించారని పేర్కొంది.

**మార్కో రూబియోతో భేటీ ఆనందంగా ఉంది : జైశంకర్, భారత విదేశాంగ మంత్రి**

అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో భేటీ కావడం తనకు చాలా ఆనందంగా ఉందంటూ జైశంకర్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఈ సందర్భంగా అనేక అంతర్జాతీయ, ద్వైపాక్షిక అంశాలపై తమ మధ్య సంభాషణలు జరిగినట్టు తెలిపారు. ప్రాధాన్య రంగాల్లో పురోగతి సాధించేందుకు నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని తాము నిర్ణయించుకున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా 2025 అక్టోబర్-నవంబర్ నాటికి ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం మొదటి దశను ముగించాలని రెండు దేశాలు అభిప్రాయపడ్డాయి. ఈ ఒప్పందం 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని ప్రస్తుత యూఎస్ 191 బిలియన్ల నుంచి యూఎస్ 500 బిలియన్లకు రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. కాగా మార్కో రూబియో, జైశంకర్ చివరిసారిగా జులైలో వాషింగ్టన్ డీసీలో జరిగిన క్వాడ్ సదస్సులో పాల్గొన్నారు. విదేశాంగ మంత్రుల సమావేశం సందర్భంగా ఇరుదేశాల మంత్రులు ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

# కుభీర్‌లో ఘనంగా ఆర్యవైశ్య మహిళల బతుకమ్మ వేడుకలు



**కుభీర్ - ప్రజా స్వేచ్ఛ**
: నిర్మల్ జిల్లా కుభీర్ మండల కేంద్రంలో మంగళవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళలు, యువతులు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మలను ఒకచోటకు చేర్చి.. బతుకమ్మ పాటలు పాడారు. ఆ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేశారు. అనంతరం మంగళ హారతులతో వెళ్లి బతుకమ్మలను గంగమ్మ ఒడికి చేర్చారు.ఈ ఏడాది పాడి పంటలు సమృద్ధిగా పండాలని, జీవితాల్లో సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, ధన సంపత్తిని కల్పించాలని గౌరమ్మను మొక్కుకున్నారు. అదేవిధంగా స్థానిక శ్రీ విట్టలేశ్వరాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ వేడుకల్లో రెడ్డి శెట్టి సునీత, ప్రణీత, స్వప్న, సురేఖ, ప్రణాళి, జ్యోతి ఆర్యవైశ్య మహిళలు, చిన్నారులు పలువురు పాల్గొన్నారు.

# 'దాదా సాహెబ్ ఫాల్కే' స్వీకరించిన మోహన్ లాల్



**న్యూఢిల్లీ- ప్రజా స్వేచ్ఛ**
మలయాళీ సూపర్ స్టార్ మోహన్ లాల్ సినిమా రంగంలోనే అత్యున్నతమై దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును స్వీకరించారు. మంగళవారం ఢిల్లీ వేదికగా జరిగిన విజ్ఞాన భవన్ లో అవార్డుల ప్రధానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదగా ఆయన అవార్డును అందుకున్నారు. 2023 ఏడాదికి గానూ మోహన్‌లాల్‌కు ప్రతిష్టాత్మకమైన దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును కేంద్రం ప్రదానం చేసింది. నాలుగు దశాబ్దాలకు పైగా సినీ రంగంలో ఉన్న మోహన్ లాల్.. మలయాళంతో పాటు తమిళం, తెలుగు, కన్నడ, హిందీ భాషల్లో 400కి పైగా చిత్రాల్లో నటించారు. ఆయన నటనకు ఇప్పటికే పలు జాతీయ అవార్డులు, పద్మశ్రీ, పద్మ భూషణ్ వంటి పురస్కారాలు లభించాయి. మలయాళ సినీ పరిశ్రమ నుంచి దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు అందుకుంటున్న రెండో వ్యక్తి మోహన్ లాల్. గతంలో ప్రముఖ దర్శకుడు అదూర్ గోపాలకృష్ణన్‌కు ఈ అవార్డు లభించింది.

# వన దేవతల గద్దెల నిర్మాణం బాధ్యత కాదు, భావోద్వేగం..

## మాస్టర్ ప్లాన్ రిలీజ్ చేసిన సీఎం



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి



హైదరాబాద్,- ప్రజా స్వేచ్ఛ

వంద రోజుల్లో మేడారం రూపురేఖలు మారనున్నాయి. వన దేవతల కోసం నవ లోకం నిర్మాణానికి అడుగులు పడ్డాయి. సమ్మక్క, సారలమ్మ గద్దెల పునర్నిర్మాణానికి మాస్టర్ ప్లాన్‌ని రిలీజ్ చేశారు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి. రాష్ట్ర మంత్రులతో కలిసి మేడారంలో తల్లులను దర్శించుకున్న రేవంత్‌రెడ్డి.. సమ్మక్క, సారలమ్మల గద్దెలు, ప్రాంగణ పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేశారు. 40 ఏళ్ల తర్వాత మేడారం ప్రాంగణ ఆధునీకరణకు అడుగులు పడ్డాయి. రెండేళ్ల ఒక్కసారి జరిగే మహా జాతరతో పాటు.. ఏడాది పొడుగునా మేడారంలో వనదేవతలైన సమ్మక్క సారలమ్మ గద్దెలను దర్శించుకునేందుకు అనుగుణంగా మేడారం అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్ రెడ్డి, మంగళవారం (సెప్టెంబర్ 23) మధ్యాహ్నం 12:40 గంట లకు గిరిజన పూజారులు గిరిజన సాంప్రదాయ ప్రకారం అభివృద్ధి పనులపై గద్దెల ప్రాంగణంలో ప్రారంభించారు. సమ్మక్క, సారలమ్మల గద్దెలు, ప్రాంగణ పునరుద్ధరణకు సంబంధించిన మాస్టర్ ప్లాన్ యానిమేషన్‌ను సీఎం రేవంత్ రిలీజ్ చేశారు.

## టీపీసీసీ లీగల్ సెల్ కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్ గా ఎం.డి.రజాక్



మెట్ పల్లి - ప్రజా స్వేచ్ఛ

మెట్ పల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా నియమితులైన కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గ లీగల్ సెల్ కమిటీ సభ్యులకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు నియామక ఉత్తర్వులను అందించారు. కన్వీనర్ గా సీనియర్ న్యాయవాది ఎం.డి.రజాక్, కో కన్వీనర్లుగా కస్తూరి రమేష్, మన్నే గంగాధర్, జాయింట్ కన్వీనర్లుగా వంగవేణు, నేరెళ్ల శ్రీధర్, జనరల్ సెక్రటరీ గా నల్ల రాజేందర్, జాయింట్ సెక్రెటరీలుగా గజ్జి గంగారాం, (మద్దుల) రాచకొండ రోజా లకు నియామక ఉత్తర్వులు అందించారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నర్సింగరావు మరియు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కొమిరెడ్డి కరం ల సూచన మేరకు టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ నియామక ఉత్తర్వులు పంపినట్లు టీపీసీసీ లీగల్ సెల్ స్టేట్ కన్వీనర్, సీనియర్ న్యాయవాది కోటగిరి వెంకటస్వామి తెలిపారు. ఈ సందర్భంగా నియామక ఉత్తర్వులు అందుకున్న న్యాయవాదులు వారి నియామకానికి సహకరించిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది, ఏజిపి అబ్దుల్ హఫీజ్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం, కార్యదర్శి రాంప్రసాద్, న్యాయవాదులు తెడ్డు ఆనంద్, సురక్ష, కోటగిరి చైతన్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్ పై కళాజాత ప్రదర్శనలు

### ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్న అభినవ ఆర్ట్స్ అకాడమీ కళాబృందం



నల్లగొండ ప్రతినిధి - ప్రజా స్వేచ్ఛ

నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి సహకారంతో జిల్లా కలెక్టర్ మరియు అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వేణుగోపాల్ రెడ్డి జిల్లా ప్రోగ్రాం అధికారి సుధాకర్ పర్యవేక్షణలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా తేదీ 22 సెప్టెంబర్ 2025 నుండి 28 సెప్టెంబర్ 2025 వరకు రెండు కళాజాత బృందాలచే ప్రజలకు అర్థమయ్యే రీతిలో కళా ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు ఈ కళా ప్రదర్శనలు హెచ్ఐవి ఎయిడ్స్ ఎలా వస్తుంది రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అభినవ ఆర్ట్స్ అకాడమీ కళాబృందం వారు పల్లె సుద్దుల రూపంలో కళాజాత కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు అందులో భాగంగా కనగల్ కొప్పోల్ గుర్రంపోడు ఉడతలపల్లి గ్రామాలలో పల్లె సుద్దుల రూపంలో కళాజాత ప్రదర్శనలు ప్రజలను ఎంతగానో ఆకొట్టుకొని ఆలోచింపజేసే విధంగా కళాకారులు పల్లె సుద్దుల రూపంలో ప్రజలకు వివరించారు ఈ కళా ప్రదర్శనలో అభినవ ఆర్ట్స్ అకాడమీ కళాబృందం టీం లీడర్ పరమేష్ బృందం సభ్యులు లింగస్వామి ప్రవీణ్ నరసింహ శైలజ కళాకారులు కళ ప్రదర్శనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది గ్రామ పెద్దలు వై ఆర్ జీ కేర్ ఎన్జీవో సిబ్బంది మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ పాజిటివ్ కేసు నమోదు

### గౌరయ్య కుంట తాండలో పాసిటివ్ కేసు నమోదు

.పెద్దమందడి/- ప్రజా స్వేచ్ఛ

పెద్దమందడి పరిధిలోని గౌరయ్య కుంట తండాలో శివ S/o లాలు నాయక్ డెంగ్యూ పాజిటివ్ నమోదు కావడం జరిగింది. హైదరాబాద్ లో హాస్టల్ లో ఉండి చదువుకుంటున్న శివ జ్వరంతో బాధపడుతూ తన స్వగృమానికి వచ్చి వనపర్తి లో పరీక్షించుకోగా డెంగు పాసిటివ్ నిర్ధారణ అయింది.ఇతడు మహబూబ్ నగర్ జనరల్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నాడు. ఈ కారణం చేత తాండాలో అన్ని గృహాలను వయస్సు 19 సంవత్సరాలు S/o లాలు నాయక్ డెంగ్యూ పాజిటివ్ నమోదు అయింది.హైదరాబాద్ లో హాస్టల్లో ఉండి చదువుకుంటున్న శివ జ్వరంతో బాధపడుతూ తన



స్వగ్రామానికి వచ్చి వనపర్తి లో పరీక్షించుకోగా డెంగు పాజిటివ్ నిర్ధారణ అయింది. ఇతడు మహబూబ్నగర్ జనరల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.ఈ కారణం చేత తండాలో అన్ని గృహాలను సందర్శించి ఆంటీ లార్వల్ ఆపరేషన్ చేపట్టడం జరిగింది. ఇంటి చుట్టుపక్కల పరిసరాలను మరియు నీరు నిల్వ ఉండే ప్రదేశాలను దోమలను పుట్టించే ప్రదేశాలను గుర్తించి దోమలు కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గ్రామస్తులకు తెలియజేయడం జరిగింది ప్రతి ఇంటిలో పైరత్నం స్ప్రే చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఓం ప్రకాష్, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్, గంధం రాజు, సాయన్న, ఏఎన్ఎం శిరీష, గ్రామపంచాయతీ కార్యదర్శి మాసమ్మ, మరియు ఆశా కార్యకర్త శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో చైతన్య యాత్ర బృందానికి సన్మానం



మెట్ పల్లి - ప్రజా స్వేచ్ఛ

ఈరోజు మెట్ పల్లి విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం వారి ఆధ్వర్యంలో ఈరోజు మెట్ పల్లి పట్టణానికి వచ్చిన విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ చైతన్య యాత్ర అదిలాబాదు నుండి అసెంబ్లీ వరకు పాదయాత్ర కొనసాగిస్తున్న విశ్వనాధుల పుష్పగిరి వారి బృందావనం మెట్ పల్లి పట్టణానికి విచ్చేసిన సందర్భంగా మెట్ పల్లి పట్టణ విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం అధ్యక్షులు కొండ మురళి సంఘ కార్యవర్గం ఆయనను వారి బృందాన్ని ఘనంగా సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము విశ్వబ్రాహ్మణ పంచకర్మలైన వడ్రంగి శిల్పా శిలా స్వర్ణ శిల్పం వృత్తులు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని విశ్వబ్రాహ్మణ పురోహితులకు దేవాలయాల్లో అవకాశం ఇవ్వాలని మహిళలకు 10 లక్షల వడివేలు రుణాలు ఇవ్వాలని శిల్ప కళాశాలలో విశ్వకర్మ సిల్క్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మా డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించి మాకు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొండా మురళి గౌరవ అధ్యక్షులు కొడిమ్యాల వెంకటస్వామి కుమార్ గారు ప్రధాన కార్యదర్శి ఇంద్రాల ఈశ్వర్ ఉపాధ్యక్షులు ఎదులాపూర్ కుమార్, అందే మారుతి బాపూజీ, మేడపు అశోక్, మేడపు శ్రీనివాస్, మండరోజు గంగాధర్, సనుగుల మాణిక్యం, మట్టెల గంగాధర్, వంశీకృష్ణ , సంబోధి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన చట్టాలతో ఎన్నో ప్రయోజనాలు



మెట్ పల్లి - ప్రజా స్వేచ్ఛ

నూతనంగా ఆవిష్కృతం అవుతున్న చట్టాలతో కక్షిదారులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని సీనియర్ న్యాయవాదులు, సీనియర్ బిజెపి నాయకులు వడ్డేపల్లి శ్రీనివాసన్, ఏలేటి నరేందర్ రెడ్డి లు అన్నారు. మెట్ పల్లి బార్ అసోసియేషన్ కు చెందిన న్యాయవాదులు ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్, తునికి వేణు గోపాల్, పసునూరి శ్రీనివాస్ లు ఇటీవల మీడియాషన్ శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా వారికీ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ, మోడీ పాలనలో ఇటీవల మూడు పురాతన చట్టాల్ని మార్చిన విషయాన్ని గుర్తు చేసారు. మీడియాషన్ ఆక్ట్ వల్ల కూడా కేసుల పరిష్కారం లో వేగం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నాంపల్లి మారుతి, కటకం వేణు గోపాల్ ఉన్నారు.

## వ్యక్తి అదృశ్యం



ఘట్కేసర్ - ప్రజా స్వేచ్ఛ

బొంత అనిల్ కుమార్ (32 ) అనే వ్యక్తి మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ బాలాజీ నగర్ లో నివాసం ఉంటున్నాడు మైసమ్మ గుట్ట ప్రాంతంలో రాయి కొడుతూ జీవనం కొనసాగిస్తున్నాడు గత రెండు రోజుల క్రితం పని నిమిత్తం మైసమ్మ గుట్టకు వెళ్లి మధ్యానం మూడున్నర గంటలకు భారత్ పెట్రోల్ బంక్ వద్ద వారి ఓనర్ వదిలేసి వెళ్లాడు అతను ఇప్పటివరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో తన తమ్ముడు అయినా బొంత భేతి రాజు, తెలిసిన ప్రదేశాలలో వెతికిన ఎలాంటి ఆచూకీ దొరకకపోవడంతో,అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు అదృశ్యమైన వ్యక్తి ఇంటి నుంచి వెళ్ళినప్పుడు పచ్చ రంగు పాయింట్, క్రీమ్ రంగు షర్టు వేసుకొని ఉన్నాడు. అతను ఆచూకీ తెలిస్తే ఘట్కేసర్ పోలీసు వారికి సంప్రదించాలని కోరారు

# తూడి మేఘా రెడ్డి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ

**– ప్రజా స్వేచ్ఛ వనపర్తి జిల్లా ప్రతినిధి.**
విద్యాసంస్థల బలోపేతానికి, వనపర్తి రాజగారి బంగ్లా (పాలిటెక్నిక్)అభివృద్ధికి అంగీకరించిన సీఎం,త్వరలోనే తీరనున్న అద్దె భవనాల ఇబ్బందులు రాష్ట్ర సీఎం వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి.గతంలో కని విని ఎరుగని రీతిలో నేడు వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని చెప్పడానికి ఇదొక నిదర్శనం.వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డిఆధ్వర్యంలో,వనపర్తి నియోజకవర్గం దినదినాభివృద్ధి చెందుతుందనడంలో అతిశయోక్తి లేదు.ఈ క్రమంలో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ని ప్రత్యేకంగా కలిసిన,వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి.నియోజకవర్గ పరిధిలోని పలు గురుకుల



పాఠశాలలకు సొంత భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడంతో అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన వనపర్తి లోనివిద్యాసంస్థలన్నింటినికి సొంత భవనాల నిర్మాణానికి అనుమతులు ఇస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారని ఎమ్మెల్యే తెలిపారు.వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల పునరుద్ధరణ పాలిటెక్నిక్ కళాశాల వెనుక గల వసతి గృహాల అభివృద్ధి పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో కొనసాగుతున్న మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల సొంత భవన నిర్మాణానికి వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామంలో కొనసాగుతున్న మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల సొంత భవన నిర్మానం తాత్కాలిక భవనాల్లో కొనసాగుతున్న మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల సొంత భవన నిర్మాణానికి మైనారిటీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల సొంత భవన నిర్మాణాలకు త్వరలోనే జి ఓ లు జారీ కానున్నట్లు ఆయన తెలిపారు.

# కవి జేపి రావుకు ఘన సన్మానం



**బైంసా ప్రతినిధి – ప్రజా స్వేచ్ఛ**
అంతర్జాతీయ సాహితీ సంస్థ శ్రీ శ్రీ కళావేదిక అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్ మరియు జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణ్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన సాహితీ కిరీటి పురస్కారానికి శ్రీ హంస వాహిని సాహిత్య కళా పీఠం అధ్యక్షులు కవి ,రచయిత జాధవ్ పుండలికి రావు పాటిల్ ఎంపికచేసి ఆహ్వాన పత్రం పంపారు. ఈనెల 28వ తేదీన హైదరాబాదులోని బిర్లా ఆడిటోరియంలో నిర్వహించే తెలుగు సాహితీ పట్టాభిషేకం మహోత్సవంలో ఈ అవార్డు అందజేయనున్నారు. అవార్డుకు ఎన్నికైన జేపి రావు పాటిల్ ను జి డి ఆర్ మెమోరియల్ కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండి డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పి డాక్టర్ అసోసియేషన్ మరియు గంగపుత్ర అధ్యక్షులు డాక్టర్ మోహన్, డాక్టర్ అశోక్, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ బ్రాంచ్ మేనేజర్ సాయినాథ్, డాక్టర్ సాయినాథ్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసిన మరాఠా సంఘం ప్రతినిధులు



**బైంసా ప్రతినిధి – ప్రజా స్వేచ్ఛ**
ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ను భైంసా మరాఠా సంఘం ప్రతినిధులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. మరాఠా సంఘం ప్రతినిధులకు సంఘంపని తీరు ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ప్రతినిధులు సంఘానికి సంబంధించిన అనేక విషయాలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వచ్చారు. సంఘానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే ప్రతినిధులకు తెలిపారు. గత ఆదివారం జరిగిన మరాఠా సంఘం ఎన్నికలల్లో ఎన్నికైన కార్యవర్గ సభ్యులు గౌరవ అధ్యక్షులుగా జాధవ్ పుండలిక్ రావు పాటిల్, అధ్యక్షులుగా కదం మోహన్ రావు పాటిల్, ఉపాధ్యక్షులుగా సూర్యవంశీ కాశీనాథ్ పాటిల్, సంపత్ పాటిల్ , ప్రధాన కార్యదర్శిగా సిందే లక్ష్మణ్ రావు పాటిల్, సహ కార్యదర్శిగా జాదవ్ సాయి కృష్ణ పాటిల్, కోశాధికారిగా సిందే దర్శన్ పాటిల్, ముఖ్య సలహాదారులుగా కదం సునీల్ పాటిల్, జాదవ్ ఉత్తం రావు పాటిల్, సభ్యులుగా డాంగే గణేష్ పాటిల్, జోక్ దండే మోహన్ రావు పాటిల్, కదం దత్తురాం పాటిల్, సూర్యవంశం సాయినాథ్ పాటిల్, సాయినాథ్ పాటిల్ ను పరిచయం చేసుకున్నారు. ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు సన్మానించారు

# కాలనీవాసులు ఇబ్బందులకు గురికాకుండా శాశ్వత పరిష్కారం

ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్ బి నగర్ నియోజకవర్గ – ప్రజా స్వేచ్ఛ**
గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని హరిహరపురం,స్నేహమయి నగర్ కాలనీ,వినూత్న ఎంక్లేవ్,గాంధీనగర్,గాంధీనగర్ సౌత్,అఖిలాండేశ్వరి కాలనీ పూర్తిగా వరదముంపుకు గురి అయిన నేపథ్యంలో మంగళవారం ఎల్.బి.నగర్ శాసనసభ్యులుదేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆయా కాలనీలలో పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీవాసులను కలిసి వాళ్ళ ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.శాశ్వత పరిష్కార దిశగా కృషి చేస్తున్నామని గుర్రంగూడ ఫారెస్ట్ లోని రాగికుంట నుండి గాంధీనగర్–స్నేహమైనగర్ –పీవీఆర్ కాలనీ–సామ నగర్ నుండి కుమ్మరికుంట వరకు వరదకాలువ నిర్మాణం కొరకు మరియు హరిహరపురం చెరువు నుండి వివేకానంద విగ్రహం,శివ సింధు చౌరస్తా – శివాలయం,గౌతమి నగర్,బతుకమ్మకుంట మీదుగా కుమ్మరికుంట వరకు వరదకాలువ నిర్మాణం కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి వచ్చే సంవత్సరం వర్షాకాలం వచ్చే లోపు వరద ముంపు సమస్య తీర్చనున్నట్టు కాలనీవాసులకు సుధీర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం లో డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనిల్ చౌదరీ,డివిజన్ భారస పార్టీ ఉపాధ్యక్షులు సందీప్ రెడ్డి,కాజా శ్రీనివాస్, రషీద్,నరేష్,అమర్థ్య,స్నేహమైనగర్ కాలనీ అధ్యక్షులు రామాంజనేయుల,హరిహరపురం కాలనీ గౌరవ అధ్యక్షులు కళ్లెం విష్ణువర్ధన్ రెడ్డి,అధ్యక్షులు శంకర్ గౌడ్,గాంధీనగర్ అధ్యక్షులు మల్లారెడ్డి,గాంధీనగర్ సౌత్ కాలనీ అధ్యక్షులు కృష్ణరెడ్డి,వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు కృష్ణ,గాయత్రినగర్ కాలనీ అధ్యక్షులు రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన చట్టాలతో ఎన్నో ప్రయోజనాలు



**మెట్ పల్లి – ప్రజా స్వేచ్ఛ**
నూతనంగా ఆవిష్కృతం అవుతున్న చట్టాలతో కక్షిదారులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని సీనియర్ న్యాయవాదులు, సీనియర్ బిజెపి నాయకులు వడ్డేపల్లి శ్రీనివాసన్, ఏలేటి నరేందర్ రెడ్డి లు అన్నారు. మెట్ పల్లి బార్ అసోసియేషన్ కు చెందిన న్యాయవాదులు ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్, తునికి వేణు గోపాల్, పసునూరి శ్రీనివాస్ లు ఇటీవల మీడియాషన్ శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా వారికీ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ, మోడీ పాలనలో ఇటీవల మూడు పురాతన చట్టాల్ని మార్చిన విషయాన్ని గుర్తు చేసారు. మీడియాషన్ ఆక్ట్ వల్ల కూడా కేసుల పరిష్కారం లో వేగం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నాంపల్లి మారుతి, కటకం వేణు గోపాల్ ఉన్నారు.

# కొండకల్ శంకర్ గౌడ్ కు నివాళి



**శేరిలింగంపల్లి– ప్రజా స్వేచ్ఛ**
తెలంగాణ రాష్ట్ర మలి దశ ఉద్యమకారులు, అప్పటి శేరిలింగంపల్లి ఇంచార్జి టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ రాజకీయ గురువు కీర్తిశేషులు కొండకల్ శంకర్ గౌడ్ 11 వ వర్ధంతి సందర్భంగా ఖాజాగూడ లోని గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా నివాళ్ళు అర్పించారు. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు శంకర్ గౌడ్ సేవలు మరువలేనివి గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో అంజమ్మ, రమేష్ గౌడ్, శామ్లెట్ శ్రీనివాస్, బాలమణి, తాహెర్, మాధవి ,బురాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభం చొరవతో బునాదిగాని కాలువ గండి పూడ్చివేత

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి



**వలిగొండ (ప్రతినిధి) – ప్రజా స్వేచ్ఛ**
వలిగొండ మండలంలోని పహిల్వాన్ పురం గ్రామంలో గల బునాది గాని చెరువులోకి వచ్చే కాలువకు ఎర్రబెల్లి సమీపంలోని నార్లకుంట వద్ద గండి పడింది.ఈ విషయాన్ని తెలుసుకున్న రైతులు వెంటనే ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.దీంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి మాజీ ఎంపిటిసి గాడిపల్లి యాదయ్య ఆధ్వర్యంలో జెసిబితో గండి పడిన ప్రాంతాన్ని గత రెండు రోజులుగా నిరంతరం శ్రమించి పూడ్చివేశారు. దీంతో కాల్వ ద్వారా చెరువు ద్వారా సాగునీరు ఉపయోగించుకునే రైతులంతా ఎమ్మెల్యే కుంభంఅనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# గాయత్రీ దేవి అలంకరణలో అమ్మవారు



**ఘట్కేసర్ ప్రతినిధి– ప్రజా స్వేచ్ఛ**
మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ రాజీవ్ గృహ కల్ప లో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో కొలువైయున్న దుర్గామాత దేవీ నవరాత్రులలో భాగంగా రెండవ రోజు గాయత్రీ దేవి రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.దేవి నవరాత్రుల భాగంగా దుర్గామాత మాలాధారణ స్వాములు అమ్మవారికి అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు
రెండవ రోజు అమ్మవారు గాయత్రీ దేవిగా బ్రాహ్మణ వేదమంత్రములచే దుర్గామాత పూజలు అందుకున్నారు ఈ కార్యక్రమంలో ఆదర్శ్ యూత్ అధ్యక్షులు శివ చౌదరి కమిటీ సభ్యులు వరికుప్పల బాబురావు బోదాస్ సురేష్ నాగరాజ్ గౌడ్ శివకుమార్ నాయక్ శ్రీను యాదవ్ ఆర్య రాజు శ్రీధర్ రెడ్డి మధు అనిల్ యాది ముదిరాజ్ సతీష్ మధు జలంధర్ సతీష్ కిరణ్ రెడ్డి దుర్గా పటేల్ సాయి చందు నవీన్ అమీర్ వినయ్ శివ గౌడ్ శ్రావణ్ పయ్యావుల సతీష్ తిరుమలేష్ బ్రిస్లరీ ప్రసాద్ రఘు రాహుల్ రమ్మీ సాంబ సోను వినయ్ వర్మ వంశీలతోపాటు మహిళలు భక్తులు యువకులు కాలనీవాసులు తదితరులు పెద్ద సంఖ్యలో అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శేషిరెడ్డి డైరీ పామ్ సందర్శించిన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**ప్రజా స్వేచ్ఛ**
**పేట/వనపర్తి జిల్లా ప్రతినిధి.**
గోపాల్ పేట మండలం చాకల్ పల్లిలోని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శేషిరెడ్డి డైరీ ఫామ్ ను వ్యవసాయ శాఖమాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డైరీ ఫార్మ్ నీ సందర్శించి నిర్వహణ ఏర్పాట్లపై తగు జాగ్రత్తలను సూచించారు.మండల పార్టీ అధ్యక్షులు బాలరాజు,చంద్రశేఖర్, మతిన్,గ్రామ అధ్యక్షుడు మనీష్,కాశీనాథ్,మన్యం నాయక్,తిరుపతయ్య గౌడ్,రాజేష్ గౌడ్,లక్ష్మారెడ్డి,వెంకటేష్,చాకల్ పల్లి గ్రామ బీఆర్ఎస్,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను అప్పగించిన సి ఐ వెంకటేశ్వర్లు



**– ప్రజా స్వేచ్ఛ**
**రామన్నపేట ప్రతినిధి**
నూతన సాంకేతిక పరిజ్ఞానం (సిఈఐఆర్)తో పోగొట్టుకున్న ఫోన్లను వెతికి పట్టుకోవడంలో రామన్నపేట పోలీసులు మంచి ఫలితాలు సాధిస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన సాల్వేరు అశోక్ అనే వ్యక్తి బస్సులో ప్రయాణిస్తుండగా ఫోను పోగొట్టుకున్నారు.ఈ మేరకు స్థానిక పోలీసులను ఆశ్రయించి,ఆయన తమ ఫోన్ పోయిందని ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన రామన్నపేట పోలీసులు సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటి రిజిస్టర్ (సీఈఐఆర్) అప్లికేషన్ ఉపయోగించి పోయిన సెల్ఫోను వెతికి పట్టుకున్నారు. ఈ క్రమంలో సాల్వేరు అశోక్ బాధితునికి మంగళవారం పోలీస్ స్టేషన్ కు పిలిపించి ఫోన్ ను స్వయంగా సిఐ వెంకటేశ్వర్లు అందజేశారు. ఫోన్ రికవరీ చేయడంలో బాధ్యతగా వ్యవహరించిన పోలిస్ టి.ప్రవీన్ కుమార్, వై.ప్రశాంత్ లను సిఐ అభినందించారు.

# బిజినెస్

## ఆల్‌టైమ్ కనిష్ఠానికి రూపీ..
# 88.73 వద్ద దేశీయ కరెన్సీ

**డాలర్‌తో పోల్చితే 45 పైసలు క్షీణించిన మారకం విలువ**
**ఒకానొక దశలో 88.82 స్థాయికి పతనం**



**ముంబై,**
ఫారెక్స్ మార్కెట్‌లో అమెరికా డాలర్ ముందు భారతీయ కరెన్సీ రూపాయి వెలవెలబోతున్నది. పడుతూలేస్తూ సాగుతున్న రూపీ విలువ.. మంగళవారం ట్రేడింగ్‌లో మరో ఆల్‌టైమ్ కనిష్ఠానికి దిగజారింది. ఈ ఒక్కరోజే 45 పైసలు నష్టపోయిన రూపాయి.. డాలర్‌తో పోల్చితే మునుపెన్నడూ లేనివిధంగా 88.73 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలోనైతే 88.82 స్థాయికి క్షీణించింది. అయితే తిరిగి కోలుకోవడంతో నష్టాల తీవ్రత తగ్గినట్టైంది.


**ఇదీ సంగతి..**
ఓవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. హెచ్-1బీ వీసా దరఖాస్తు ఫీజును ఏకంగా లక్ష డాలర్లకు పెంచడంతో భారతీయ ఐటీ సేవల ఎగుమతులకు గట్టి దెబ్బే తగిలింది. మరోవైపు నిరంతరాయంగా దేశీయ మార్కెట్ల నుంచి విదేశీ ఫండ్స్ తరలిపోతుండగా.. ఇంకోవైపు స్టాక్ మార్కెట్లు వరుస నష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. ఈ నేపథ్యంలో రూపాయి జీవనకాల కనిష్ఠ స్థాయిలకు బలహీనపడింది. ఈ పరిణామాలన్నింటిపై ఇప్పుడు మార్కెట్ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పెరిగిన హెచ్-1బీ వీసా దరఖాస్తు రుసుముతో మునుపటిలాగా భారతీయులు అమెరికాకు వెళ్లే వీలుండదని, ఇదే జరిగితే దేశంలోకి రెమిటెన్సులు తగ్గి డాలర్ల రాక పడిపోయే ప్రమాదం ఉందని అంటున్నారు. డాలర్‌కు డిమాండ్ అంతకంతకూ పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో.. ఐటీ ఎగుమతుల పతనం, రెమిటెన్స్‌లకు బ్రేక్ వంటివి భారతీయ ఫారెక్స్ నిల్వలను ప్రభావితం చేస్తాయని, దీనికి రూపాయి నష్టాలు తోడైతే మరింత వేగంగా డాలర్లు కరిగిపోవచ్చని విశ్లేషిస్తున్నారు. సోమవారం కూడా డాలర్‌తో చూస్తే రూపాయి విలువ 12 పైసలు తగ్గిన సంగతి విదితమే.

## పుత్తడి 1.19 లక్షలకు..
## దేశీయ మార్కెట్లో చారిత్రక గరిష్ఠ స్థాయికి చేరిక

**మరో రూ.2,700 పెరిగిన పదిగ్రాముల ధర**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23**
బంగారం సామాన్యుడికి అందనంటున్నది. రోజుకొక గరిష్ఠ స్థాయిలో కదలాడుతున్న పుత్తడి మరో ఉన్నత శిఖరాలకు చేరుకున్నది. అమెరికా హెచ్-1బీ వీసా ఫీజును పెంచుతూ ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఇతర కరెన్సీలు భారీగా పతనమవుతున్నాయి. దీంతో మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాలకు మళ్లించడంతో వీటి ధరలు ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్నాయి.

దేశ రాజధాని న్యూఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పుత్తడి ధర మంగళవారం ఒకేరోజు రూ.2,700 ఎగబాకి రూ.1,18,900 పలికింది. సోమవారం రూ.2,200 పెరిగిన ధర ఆ మరుసటి రోజు ఇంతకంటే అధికంగా నమోదైంది. దీంతో గడిచిన రెండు రోజుల్లోనే పుత్తడి ఏకంగా రూ.5 వేలకు పైగా ఎగబాకినట్టు అయింది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల ధర రూ.2,650 అందుకొని మరో చారిత్రక గరిష్ఠ స్థాయి



రూ.1,18,300కి చేరుకున్నది. ఇటు హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన గోల్డ్ ధర రూ.2 వేలు అందుకొని రూ.1,19,00 పలికింది.

**రూ.1.40 లక్షలకు వెండి**
పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ వెండి మరో ఉన్నత శిఖరాలను అధిరోహించింది. కిలో వెండి రూ. 3,220 ఎగబాకి ఆల్‌టైం హై రూ.1,39, 600కి చేరుకున్నది. డాలర్‌తో పోలిస్తే రూపాయి బక్కచిక్కడం, హెచ్1-బీ వీసా ఫీజు పెంచడంతో దేశీయ ఐటీ సంస్థలపై పిడుగుపడ్డట్టు అయిందని దీంతో మదుపరులు తమ పెట్టుబడులను అతి విలువైన లోహాలవైపు మళ్లించడంతో వీటి ధరలు పరుగెత్తుతున్నాయని హెచ్‌డీఎఫ్‌సీ వర్గాలు వెల్లడించాయి.

**ఐదేండ్లలో 2 లక్షలకు..**
బంగారం ధరలు త్వరలో 2 లక్షలకు చేరుకునే అవకాశాలున్నాయని మార్కెట్ వర్గాలు అంచనావేస్తున్నాయి. గడిచిన ఐదేండ్లలో 50 శాతం వరకు పెరిగిన ధరలు వచ్చే ఐదేండ్లలో ఇదే స్పీడ్‌తో రూ.2 లక్షలను అధిగమించవచ్చని విశ్లేషకులు పేర్కొన్నారు. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు, అమెరికా ఆర్థిక పరిస్థితులు, సెంట్రల్ బ్యాంకులు ఎగబడి పుత్తడిని కొనుగోలు చేయడం కూడా ధరలు పెరగడానికి ప్రధాన కారణాలని పేర్కొన్నారు.

ఈ ఏడాది ఇప్పటి వరకు పదిగ్రాముల బంగారం ధర రూ.39,950 లేదా 50.60 శాతం ఎగబాకింది. డిసెంబర్ 31, 2024న రూ.78,950గా ఉన్నది.

అలాగే కిలో వెండి రూ.49,900 లేదా 55.63 శాతం పెరిగింది. గతేడాది చివరిరోజు రూ.89,700 గా నమోదైంది.

## రూ.49,999కే ఓలా స్కూటర్లు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23**
ఓలా ఎలక్ట్రిక్ మంగళవారం ప్రస్తుత పండుగ సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక ప్రచార కార్యక్రమానికి తెరతీసింది. ఇందులో భాగంగానే నవరాత్రుల సందర్భంగా ఓలా మూరత్ మహోత్సవ్ కింద ఎస్1 స్కూటర్లు, రోడ్‌స్టర్ ఎక్స్ మోటర్‌సైకిళ్ల ప్రారంభ ధరను రూ.49,999గానే నిర్ణయించింది. ఈ 9 రోజులపాటు ఈ ధరలు అందుబాటులో ఉంటాయి.

ఎస్1 ఎక్స్ 2కిలోవాట్స్, రోడ్‌స్టర్ ఎక్స్ 2.5కిలోవాట్స్ మాడల్స్ రూ.49,999కే లభిస్తాయి.

ఎస్1 ప్రోప్లస్ 5.2కిలోవాట్స్, రోడ్‌స్టర్ ఎక్స్‌ప్లస్ 9.1కిలోవాట్స్ మాడల్స్ ధర 99,999గా ఉన్నది.

ప్లస్ రేంజ్ 4680 భారత్ సెల్ బ్యాటరీ ప్యాక్స్‌తో వస్తున్నాయి.



ఇది పరిమితకాల ఆఫర్. ముందొచ్చినవారికే దక్కుతాయి.

## జోరు తగ్గకుండా..
## నేడు బంగ్లాదేశ్‌తో తలపడనున్న భారత్

**గెలిచిన జట్టు ఫైనల్స్‌కు**
**రాత్రి 8 గంటల నుంచి ప్రారంభం**

దుబాయ్ ఆసియా కప్‌లో డిఫెండింగ్ చాంపియన్స్‌గా బరిలోకి దిగి స్థాయికి తగ్గ ప్రదర్శన చేస్తున్న భారత జట్టు బుధవారం మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. గ్రూప్ దశలో అజేయంగా నిలిచి సూపర్-4లో పాకిస్థాన్‌తో ఆడిన తొలి మ్యాచ్‌లోనే దాయాదిని చిత్తుచేసిన టీమ్‌ఇండియా నేడు బంగ్లాదేశ్‌ను ఢీకొననుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఫైనల్స్‌కు అర్హత సాధించే అవకాశం ఉండటంతో భారత్ జోరు కొనసాగించాలని భావిస్తున్నది. కొంతకాలంగా బంగ్లాదేశ్‌లో ఏర్పడిన రాజకీయ అనిశ్చితి కారణంగా ఆ దేశంతో ద్వైపాక్షిక సంబంధాలు దెబ్బతినడంతో ఆగస్టులో బంగ్లాతో జరగాల్సిన పరిమిత ఓవర్ల సిరీస్‌లను భారత్ రద్దు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇరుజట్ల మధ్య నేడు దుబాయ్ వేదికగా జరుగబోయే పోరులో బంగ్లా ఎలా ఆడుతుందనేది ఆసక్తికరంగా మారింది. కానీ టీ20 ఫార్మాట్‌లో బంగ్లాదేశ్‌తో ఆడిన 17 మ్యాచ్‌లలో ఏకంగా 16




గెలుచుకుని సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శిస్తున్న భారత్‌కు ఆ జట్టు ఏమాత్రం పోటీనిస్తుందనేది చూడాలి.

**తిప్పేవారిదే గెలుపు..**
బలాబలాలపరంగా చూస్తే టీమ్‌ఇండియాకు బంగ్లా పోటీయే కాదు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్.. ఇలా అన్ని విభాగాల్లోనూ మెన్ ఇన్ బ్లూ బంగ్లా కంటే మెరుగ్గా ఉంది. కానీ దుబాయ్ పిచ్ స్పిన్నర్లకు స్వర్గధామంగా ఉన్న నేపథ్యంలో ఇక్కడ బంతిని తిప్పేవారిదే ఆధిపత్యం కానుంది. అయితే బంతి దొరికితే బౌండరీ లైన్ ఆవల పడేయాలన్నంత కసితో బాదుతున్న అభిషేక్ శర్మతో పాటు పాక్‌తో మ్యాచ్‌లో టచ్‌లోకి వచ్చిన శుభ్‌మన్ గిల్ ఓపెనింగ్ ద్వయాన్ని ఆపడం బంగ్లా బౌలర్లకు పెను సవాలే. ఈ ఇద్దరితో పాటు కెప్టెన్ సూర్య, మిడిలార్డర్‌లో తిలక్, శాంసన్, హార్దిక్, దూబె జోరుకు అడ్డుకట్ట వేయడానికి ఆ జట్టు శ్రమించాలి. పేస త్రయం ముస్తాఫిజుర్, టస్కిన్, తాంజిమ్ ఆరంభ ఓవర్లలో భారత్‌ను కట్టడి చేయాలని బంగ్లాదేశ్ కోరుకుంటున్నది. స్పిన్నర్లు రిషద్ హొసేన్, మెహది హసన్ రాణిస్తేనే ఆ జట్టుకు ప్రత్యర్థిని భారీ స్కోరు చేయకుండా నిలువరించే అవకాశం దక్కుతుంది.

ఇక భారత స్పిన్ త్రయం (అక్షర్, కుల్‌దీప్, వరుణ్)ను ఎదుర్కోవడం బంగ్లాకు శక్తికి మించిన పనే. ఆ జట్టులో కెప్టెన్ లిటన్ దాస్, తౌవిద్ హృదయ్, సైఫ్ హసన్ మాత్రమే ఈ టోర్నీలో స్పిన్‌ను మెరుగ్గా ఆడుతున్నారు. పేస్ విభాగంలో బుమ్రాకు విశ్రాంతినిస్తే హార్దిక్‌కు జతగా అర్ష్‌దీప్ తుది జట్టులో ఉంటాడు. మధ్య ఓవర్లలో శివమ్ దూబె భారత్‌కు సర్‌ప్రైజ్ ప్యాకేజీలా మారాడు. అతడు బంతినందుకున్న ప్రతిసారి వికెట్లు పడగొడుతుండటం జట్టుకు కలిసొస్తున్నది. టాస్ గెలిచిన జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుంటున్న నేపథ్యంలో బంగ్లా గనుక టాస్ గెలిస్తే భారత్‌కు ఇబ్బందులు తప్పకపోవచ్చు.

# స్పోర్ట్స్

## ఆసీస్‌కు ఎదురుదెబ్బ



**బెంగళూరు**
మరికొద్దిరోజుల్లో మొదలుకాబోయే మహిళల వన్డే ప్రపంచకప్‌నకు ముందే డిఫెండింగ్ చాంపియన్స్ ఆస్ట్రేలియాకు ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు ఆల్‌రౌండర్ గ్రేస్ హరీస్ గాయంతో టోర్నీకి దూరమైంది.టీవలే ఢిల్లీ వేదికగా భారత్‌తో ముగిసిన మూడో వన్డేలో గాయపడ్డ ఆమె.. ప్రపంచకప్‌నకు దూరం కానుంది. హరీస్ స్థానంలో హెథర్ గ్రాహమ్‌ను ఎంపికచేసినట్టు తెలుస్తున్నది.

## సుతార్ ఫైఫర్.. ఆస్ట్రేలియా ఏ 350/9




**లక్నో**
ఆస్ట్రేలియా 'ఏ'తో లక్నోలో జరుగుతున్న అనధికారిక రెండో టెస్టులో భారత 'ఏ' లెఫ్టార్మ్ స్పిన్నర్ మానవ్ సుతార్ ఐదు వికెట్ల (5/93)తో సత్తాచాటాడు.సుతార్‌తో పాటు గుర్నూర్ బ్రర్ (2/71) రాణించడంతో తొలి ఇన్నింగ్స్‌లో మొదటి రోజు ఆట ముగిసేసరికి ఆస్ట్రేలియా 'ఏ'.. 350/9 స్కోరు చేసింది. జాక్ ఎడ్వర్డ్స్ (88), కెప్టెన్ నాథన్ మెక్‌స్వీని (74) అర్ధ శతకాలతో మెరిశారు.

## పాక్ పోటీలోనే.. శ్రీలంకపై విజయం

**రాణించిన ఆఫ్రిదీ, నవాజ్, హుస్సేన్**

**అబుదాబి**
ఆసియాకప్‌లో పాకిస్థాన్ ఇంకా పోటీలోనే ఉంది. టోర్నీలో నిలువాలంటే కచ్చితంగా గెలువాల్సిన మ్యాచ్‌లో పాక్ సమిష్టి ప్రదర్శన కనబరిచింది. మంగళవారం జరిగిన సూపర్-4 మ్యాచ్‌లో పాకిస్థాన్ 5 వికెట్ల తేడాతో శ్రీలంకపై విజయం సాధించింది. తొలుత లంక నిర్ణీత 20 ఓవర్లలో 133/8 స్కోరు చేసింది. కమిందు మెండిస్(44 బంతుల్లో 50, 3ఫోర్లు, 2సిక్స్‌లు) సమయోచిత అర్ధసెంచరీతో జట్టుకు పోరాడే స్కోరుకు అందించాడు. ఆఫ్రిదీ(3/28) మూడు వికెట్లు తీయగా, రవూఫ్(2/37), హుస్సేన్ (2/18) రెండేసి వికెట్లు పడగొట్టారు. ఆ తర్వాత



లక్ష్యఛేదనకు దిగిన పాక్ 18 ఓవర్లలో 138/5 స్కోరు చేసింది. నవాజ్(38 నాటౌట్), హుస్సేన్(32 నాటౌట్) పాక్ విజయంలో కీలకమయ్యారు. తీక్షణ, హసరంగ రెండేసి వికెట్లతో రాణించారు.

**మెండిస్ ఒక్కడే!**
పాక్ స్టార్ పేసర్ ఆఫ్రిదీ ఆదిలోనే లంకను కోలుకోలేని ఎదురుదెబ్బ తీశాడు. ఇన్నింగ్స్ తొలి ఓవర్ రెండో బంతికే కుశాల్ మెండిస్(0)ను ఔట్ చేశాడు. వచ్చి రావడంతో సిక్స్‌తో ఆకట్టుకున్న నిస్సనక(8)..కీపర్ క్యాచ్‌తో ఔటయ్యాడు. దీంతో లంక 18 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయింది. ఓవైపు వికెట్లు పడుతున్నా..కెప్టెన్ అసలంక(20) బౌండరీలతో ఆకట్టుకున్నాడు. బౌలింగ్ మార్పుగా వచ్చిన రవూఫ్‌ను ఫోర్‌తో ఆహ్వానించిన కుశాల్ పెరెరా(15) మూడో వికెట్‌గా పెవిలియన్ చేరడంతో పవర్‌ప్లే ముగిసే సరికి లంక 3 వికెట్లు కోల్పోయి 53 పరుగులు చేసింది. దెబ్బ మీద దెబ్బ అన్నట్లు హుస్సేన్ 8వ ఓవర్‌లో అసలంకతో పాటు శనక(0) వరుస బంతుల్లో ఔట్ కావడంతో లంక 58 పరుగులకే సగం వికెట్లు కోల్పోయింది. ఈ తరుణంలో పాక్ అంచనాలను కమిందు మెండిస్ తలకిందులు చేశాడు. ఈ క్రమంలో ఆరో వికెట్‌కు హసరంగతో 22 పరుగులు, ఏడో వికెట్‌కు కరుణరత్నె(17 నాటౌట్) తో కలిసి 43 పరుగులు జోడించాడు.



## తల్లి కాబోతున్న కత్రినా కైఫ్..
# బేబీ బంప్ ఫోటోతో ప్రకటన

బాలీవుడ్ స్టార్ జంట కత్రినా కైఫ్, విక్కీ కౌశల్ తల్లిదండ్రులు కాబోతున్నారు. ఈ విషయాన్ని కత్రినా కైఫ్ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. కొన్ని నెలలుగా కత్రినా గర్భవతి అని వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఈ వార్తలను నిజం చేస్తూ.. కత్రినా ఈ శుభవార్తను సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. విక్కీ కౌశల్‌తో కలిసి బేబి బంప్ ఫొటోని షేర్ చేసింది. 'మా జీవితంలో అత్యంత అందమైన అధ్యాయాన్ని సంతోషం, కృతజ్ఞతతో ప్రారంభిస్తున్నాము' అని ఫోటోకు క్యాప్షన్ ఇచ్చింది ఈ జంట. ఇక ఈ పోస్ట్‌కి సెలబ్రిటీలు, అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కత్రినా కైఫ్, విక్కీ కౌశల్ 2021 డిసెంబర్ 9న రాజస్థాన్‌లోని సిక్స్ సెన్సెస్ ఫోర్ట్‌లో వివాహం చేసుకున్నారు. పెళ్లైన నాలుగేళ్ల తర్వాత ఇప్పుడు ఈ దంపతులు తల్లిదండ్రులు కాబోతున్నారు.

# ఇలాంటి నిర్ణయం నెవర్ బీ ఫోర్..
## అవికా ఏమన్నా ప్లాన్ వేసిందా..



చిన్నారి పెళ్ళికూతురు'గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది అవికా గోర్ . చైల్డ్ ఆర్టిస్ట్‌గా కెరియర్ ప్రారంభించి ప్రపంచస్థాయిలో పేరు తెచ్చుకుంది. తదుపరి ఫీచర్ చిత్రాల్లోనూ అవకాశాలు అందుకొని హీరోయిన్‌గా పలు చిత్రాల్లో నటించి మెప్పించింది. ఇప్పుడామె చేసిన ఓ పనికి అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘటన ఎక్కడా జరగలేదని కామెంట్స్ పెడుతున్నారు. త్వరలో అవికా గోర్ కూడా పెళ్లి కూతురు కానుంది. ఆమె పెళ్లి చేసేకోబోయేది నటుణ్ణి కాదు. ఓ వ్యాపారవేత్తను. మిలింద్ చాంద్వానీతో దాదాపు 5 సంవత్సరాలుగా ఆమె ప్రేమలో ఉంది. ఈ ఏడాది జూన్‌లో వీళ్ళిద్దరూ నిశ్చితార్థం కూడా చేసుకున్నారు. ఈ నెల 30వ తేదీన మిలింద్‌తో కలిసి ఏడడుగులు వేయబోతున్నట్లు అవికా ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలిపింది.అయితే ఇక్కడ ఓ ప్రత్యేకత ఉంది. తన పెళ్లిని 'పతి పత్ని ఔర్ పంగా' అనే రియాలిటీ షోలో ప్రసారం చేయబోతున్నారు. టీవీ ప్రేక్షకులకు ఎంతో దగ్గరై, వారి అభిమానాన్ని గెలుచుకున్న ఆమె టీవీ ప్రేక్షకుల సమక్షంలోనే పెళ్లి చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. తాను హోస్ట్ గా వ్యవహరిస్తున్న రియాల్టీ షోలో తన ప్రియుడితో ఏడడుగులు వేయబోతున్నాను అంటూ స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ విషయం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇదే జరిగితే ఒక రియాల్టీ షోలో పెళ్లి చేసుకున్న తొలి నటిగా రికార్డ్ సృష్టించబోతోంది అంటూ అబిమానులు కామెంట్స్ పెడుతున్నారు. సెప్టెంబర్ 30వ తేదీన ఈ రియాల్టీ షో లైవ్‌లో అవికా గోర్ వివాహం జరగనుంది. 'ఉయ్యాల.. జంపాల' చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైన ఈ బ్యూటీ సినిమా చూపిస్త మామ, రాజు గారి గది - 3, ఎక్కడికి పోతావు చిన్నవాడా వంటి చిత్రాల్లో నటించి తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది. నటిగానే కాకుండా నిర్మాతగానూ కొనసాగుతుంది. అయితే పెళ్లి తర్వాత టీవీ, సినిమా రంగాల్లో కొరసాగుతుందా లేదా అనేది చూడాలి.

# రామ్ రాసిన పాట భాగ్యశ్రీ నోట



యువతలో ప్రత్యేకమైన క్రేజ్ సంపాదించుకున్న కథానాయిక భాగ్యశ్రీ బోర్సే. రవితేజ 'మిస్టర్ బచ్చన్' చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈ అందాలభామ రీసెంట్‌గా విజయ్ దేవరకొండతో 'కింగ్డమ్' మూవీలో మెరిశారు. ప్రస్తుతం రామ్ పోతినేని నటిస్తున్న 'ఆంధ్రా కింగ్ తాలూకా'లో నటిస్తున్నారు. మహేశ్‌బాబు.పి దర్శకుడు. వచ్చే నెల 28న సినిమా విడుదల కానుంది.ఇదిలావుంటే.. ఈ సినిమాకోసం హీరో రామ్ కవిగా మారారు. ఈ సినిమాలో ఆయన ఓ పాట స్వయంగా రాశారు. అనిరుధ్ ఆ పాటను స్వరపరిచారు. ఇప్పటికే ఆ పాట చార్ట్ బస్టర్‌గా నిలిచింది. యువతను కూడా ఆకట్టుకున్నది. విశేషమేంటంటే.. ఈ పాటను రీసెంట్‌గా భాగ్యశ్రీ బోర్సే స్వయంగా ఆలపించింది. బ్యాగ్రౌండ్‌లో ఈ మెలోడీ ప్లే అవుతుంటే.. ఈ పాటలోని లిరిక్స్‌ని అందంగా ఆలపించారు భాగ్యశ్రీ బోర్సే. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో వైరల్ అవుతున్నది. రామ్, భాగ్యశ్రీ బోర్సే రిలేషన్‌లో ఉన్నట్టు గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రామ్ రాసిన పాటను భాగ్యశ్రీ పాడటం హాట్‌టాపిక్‌గా మారింది.



# గ్లామర్ షోతో సోషల్ మీడియా హీట్ ఎక్కిస్తున్న తమన్నా..
## - గ్లామర్ షోలో మిల్కీ బ్యూటీ కొత్త అధ్యాయం

చూస్తున్నారుగా.. తమన్నా లేటెస్ట్ వీడియో సాంగ్..! ఈ ఒక్క పాటతో యూట్యూబ్ మాత్రమే కాదు.. సోషల్ మీడియా కూడా తగలబడిపోతుంది. ఈమె గ్లామర్ షో చూసి ముక్కున వేలేసుకుంటున్నారు.షారుక్ ఖాన్ తనయుడు ఆర్యన్ ఖాన్ దర్శకత్వంలో వచ్చిన ది బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్ సిరీస్ కోసం నెక్స్ట్ లెవల్ గ్లామర్ షో చేసారు మిల్కీ బ్యూటీ.తమన్నా గ్లామర్ షో చేయడం ఇదేం కొత్త కాదు.. కానీ ఇంతగా రెచ్చిపోవడం మాత్రం ఇదే తొలిసారి.బాలీవుడ్‌లో రోజురోజుకీ పెరుగుతున్న పోటీ తట్టుకోవాలంటే.. ఈ మాత్రం షో తప్పదంటున్నారు మిల్కీ బ్యూటీ. గఫూర్ సాంగ్ మాత్రమే కాదు.. ఈ మధ్య బాలీవుడ్‌లో ఏ సాంగ్ చేసినా కూడా పీక్స్‌లో రెచ్చిపోతున్నారు తమన్నా.పైగా తమన్నా స్పెషల్ సాంగ్ చేస్తే తమ సినిమా హిట్ అని భావిస్తున్నారు మేకర్స్. ఇదే వెబ్ సిరీస్‌ల వరకు వచ్చింది కూడా..! కెరీర్ మొదట్నుంచీ గ్లామర్ షో చేసినా హద్దుల్లో ఉన్న తమన్నా.ఈ మధ్య ఇంటిమేట్ సీన్స్‌కు కూడా ఓకే అనేస్తున్నారు. ఇప్పుడున్న పోటీలో ఉనికి చాటుకోవడం కోసం సిద్ధంగా ఉండాల్సిందే అంటున్నారు ఈ బ్యూటీ.

# ఎట్టకేలకి అఖండ 2 రిలీజ్ డేట్ ఎప్పుడో చెప్పిన బాలయ్య..
## ఇక ఫ్యాన్స్ ఖుషీ మామూలుగా లేదు..!




నందమూరి బాలకృష్ణ హీరోగా, బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందుతున్న 'అఖండ 2: తాండవం' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. సింహా, లెజెండ్, అఖండ వంటి బ్లాక్‌బస్టర్లతో వీరి కాంబో ఇప్పటికే హిట్ ఫార్ములాగా నిలిచిన సంగతి తెలిసిందే. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మిస్తున్న అఖండ 2 చిత్రానికి బాలయ్య చిన్న కుమార్తె ఎం.తేజస్విని నందమూరి సమర్పకురాలిగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌లో ప్రత్యేకంగా వేసిన సెట్‌లో 600 మంది డ్యాన్సర్లతో మాస్ సాంగ్‌ని చిత్రీకరించారు. భాను కొరియోగ్రఫీలో, తమన్ స్వరపరిచిన ఈ పాట బాలయ్య ఎనర్జీ, మాస్ మూమెంట్స్‌తో థియేటర్లలో ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తుందని యూనిట్ విశ్వాసం వ్యక్తం చేస్తోంది.ఇక ఇప్పటికే విడుదలైన టీజర్ అద్భుత స్పందన తెచ్చుకొని సినిమాపై భారీ అంచనాలను పెంచేసింది. చిత్రంలో సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఆది పినిశెట్టి కీలక పాత్రలో కనిపించనున్నారు. యాక్షన్ సీక్వెన్స్‌లతో పాటు ప్రధాన సన్నివేశాల షూట్ దాదాపు పూర్తయింది. మేకర్స్ తొలుత దసరా కానుకగా సెప్టెంబర్ 25న సినిమాను విడుదల చేయాలని ప్రకటించినా, షూటింగ్ ఆలస్యం కావడంతో వాయిదా వేశారు. తాజాగా అఖండ 2 విడుదలపై బాలకృష్ణ క్లారిటీ ఇచ్చారు. అసెంబ్లీ లాబీలో నందమూరి బాలకృష్ణ, ఎమ్మెల్యేలకు చిట్ చాట్ జరగగా, ఆ సమయంలో . బాలకృష్ణకు ఎదురుపడిన ఎమ్మెల్యేలు, మంత్రులు అఖండ 2 రిలీజ్ గురించి అడిగారు. ఆ సమయంలో బాలయ్య డిసెంబర్ 5న అఖండ 2 విడుదలవుతుందని తెలియజేశారు. పాన్ ఇండియా సినిమాగా వివిధ భాషల్లో తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. హిందీ డబ్బింగ్ కూడా చాలా బాగా వచ్చిందని బోయపాటి శ్రీను అన్నారని వెల్లడించారు. అన్ని భాషల్లోనూ ప్రమోషన్ కార్యక్రమాలు జరుగుతాయని చెప్పిన బాలయ్య తాను ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్టు తెలియజేశారు. అఖండ మూవీని జనాలు ఎంతో ఆదరించారు. అఖండ 2 కోసం ఆడియన్స్ కూడా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492